నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 8




సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఆ మేరకు పరీక్షల షెడ్యూల్ ను ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిందన్నారు. సాధారణ ఇంటర్మీడియట్ పరీక్షలకు 9,289 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 9,108 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతారన్నారు. ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలకు 455 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 440 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతారన్నారు. మొదటి, రెండు సంవత్సరాలకు




కలుపుకొని మొత్తంగా 19,292 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 36 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశామని, ఒకేషనల్ పరీక్షలకు 11 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాలవద్దకు ఆర్టీసీ బస్సులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రా లకు విద్యార్థులు వెళ్లేలా బస్సుల షెడ్యూల్ ను ఏర్పా టు చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకు ండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహ ణలో సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం కొరకు 90007 97779 నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ఠ, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా కన్వీనర్ జి కె జబీర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బాలవికాస్ పోటీల్లో విద్యార్థుల ఘనత

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెదలంకలో శ్రీ సత్య సాయి బాలవికాస్ 42వ వార్షికోత్సవ సందర్భంగా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన బాలల పోటీలలో భట్టిప్రోలు తమన్న మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ఘనతను చాటినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కే కోటేశ్వరమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలవికాస్ విద్యార్థులు తమ ఘనతను వివిధ విభాగాల్లో చాటుకున్నారన్నారు. వ్రాత పరీక్ష,శివోపాసన మంత్రాలు, నారాయణోపనిషత్, భజన పాటలు, మానవతా విలువలు విభాగంలో తమ సత్తా చాటి బహుమతులు సాధించారన్నారు.రామాయణం పోటీలో ఆరుగురు బహుమతులు సాధించారని ఆమె పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కే.కోటేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు ఎం శ్రీ సత్య రత్న,డి లక్ష్మీపార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## కుక్కల అంకిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు: కావూరి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధి పడమర పంచాయతీ జివి ఆర్ పాలెం కు చెందిన కుక్కల అంకిరెడ్డి తీవ్ర అనారోగ్య కారణంగా సోమవారం మృతి చెందారు సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేగేసేన నరేంద్ర వర్మరాజు ఆదేశాల మేరకు బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి అంకిరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంకిరెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని అన్నారు. అంకిరెడ్డి మట్టి ఖర్చుల నిమిత్తం10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలం బోధనంపాడు గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. భోజనంపాడు గ్రామ మునకు చెందిన పయ్యావుల పెద్ద కోటయ్య తన మనుమరాలు రూపశ్రీతో పొలం వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా దర్శి గ్రామ నుంచి కురిచేడు వైపు వస్తున్న గుర్తుతెలియని ద్విచక్ర వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టడంతో పయ్యావుల పెద్ద కోటయ్యకు



అతని మనవరాలు రూపశ్రీకి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. ప్రమాదం గమనించిన స్థానికులు 108కి కాల్ చేయగా సమాచారం అందుకున్న దర్శి 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ కురంగి నరేష్ బాబు ఈఎంటి బాలజ్యోతి సంఘటన స్థలానికి చేరుకొని వారిని ప్రథమ చికిత్స చేసుకుంటూ దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.

## కార్పొరేషన్ ఛైర్మన్‌లను కలిసిన ఫిరోజ్

కనిగిరి, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మెన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర సీడాప్ ఛైర్మెన్ జి.దీపక్ రెడ్డిలను కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్



ఫిరోజ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి పట్టణం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారికి వివరించారు.

## పట్టణ శివారుకాలనీల్లో పోలీసులు కార్డన్ సెర్చ్

అద్దంకి, మేజర్‌న్యూస్: గంజాయి నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని దర్శి డీఎస్పీ. బి. లక్ష్మీనారాయణ అన్నారు. అద్దంకి పట్టణ శివారు గుర్రాలకాలనీ, ఏకలవ్యనగర్ లో సోమవారం తెల్లవారు జామున కార్టన్ సెర్చ్ నిర్వహించారు.




ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 45 వాహనాలు స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు.ప్రతి ఇంటినీ సోదా చేసి అనుమానితుల్ని ప్రశ్నించారు. గంజాయి అమ్మకాలు, వినియోగాలు అనేవి లేకుండా చేయాలనే ప్రయత్నంలో భాగంగా కార్టన్ సెర్చ్ నిర్వహించినట్లు డీ.ఎస్.పీ. తెలిపారు. వేకువ జామున నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు నిరాటంకంగా ఈకార్యక్రమం జరిగింది. అయితే అధికవడ్డీకి ఆశపడి ద్విచక్రవాహనాలను తాకట్టు పెట్టుకున్న వారు మాత్రం వారి వద్ద గల పత్రాలు చూపారు. అయితే అసలైన వాహన యజమాని అందుబాటులో లేకపోవటంతో వాటిని పోలీస్టేషన్ కు తరలించారు. అనంతరం యువకులతో కలిసి కాలనీలో ప్రదర్శన నిర్వహించారు.'గంజాయి వద్దు బ్రో, మత్తుకు బానిసలు కావద్దు సోదరా' అంటూ సీ.ఐ. ఏ.సుబ్బరాజు ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. చేతి వేలిముద్రల ద్వారా నేరచరిత్ర సులభంగా తెలిసే వీలున్నందున కాలనీ యువకుల నుంచి వాటిని సేకరించారు. అద్దంకి రూరల్ సీఐ డి. మల్లిఖార్జునరావు, అద్దంకి, మేదరమెట్ల, బల్లికురవ, కొరిశపాడు, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్ఐలు పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి పత్రాలు చూపిన వాటిని విడుదల చేశారు.

## ముగిసిన సంక్రాంతి ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక వై ఆర్ జడ్పీహచ్ పాఠశాల నందు ఏర్పాటుచేసిన సంక్రాంతి ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ – 2026 ఘనంగా ముగిసింది. గత పది రోజుల నుంచి క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం 32 టీములు ఈ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనగా




ఆదివారంతో ముగిసింది. హోరాహోరీగా ఆదివారం జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో బాలా లెవెల్స్ కురిచేడు వర్సెస్ ఏఆర్‌పి లెవెన్ కురిచేడు రెండు టీములు మధ్య రసవంతంగా జరిగి తుదకు బాలా లెవెల్స్ విన్నర్‌గా గెలుపొందింది. గెలిచిన విన్నర్ టీమ్ కురిచేడు బాల 11 టీమునకు 30 వేల రూపాయలు బహుమతిని స్పాన్సర్ దేవతి జ్యువెలరీ షాప్ ప్రొప్రైటర్ దేవతి నాగేంద్ర, ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు స్పాన్సర్ చప్పిడి సుబ్రమణ్యం రన్నర్ ఏ.ఆర్.పి బాబా లెవెల్, మూడో బహుమతి 10 వేల రూపాయలు స్పాన్సర్ తేజ రైస్ మార్కెట్ వారు త్రిపురాంతకం క్రికెట్ జట్టు నకు అందజేశారు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను స్పాన్సర్ అందించారు.

## నేడు అయ్యవారిపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు నూతన బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతు న్నాయి. సోమవారం అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని





రామకృష్ణ, గ్రామ టిడిపి నేతలు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ సన్నాహకాలు పూర్తి చేశారు. విగ్రహావిష్కరణకు అవసరమైన వేదిక, సభా ఏర్పాట్లు, బస్ షెల్టర్ వద్ద సౌకర్యాలు అన్నీ సక్రమంగా సిద్ధం చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మార్నేని రామకృష్ణ తెలిపారు.నేడు సాయంత్రం రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి, బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్న నేపథ్యంలో టిడిపి అయ్యవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ నేతృత్వంలో ఏర్పాట్లను మరింత వేగవంతం చేశారు.



## సమస్యల పరిష్కార వేదికకు 36 అర్జీలు

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వరకట్న వేధింపులు, కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు తదితర పలు సమస్యలతో మొత్తం 36 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అర్జీదారుల సమస్యలను కూలంకషంగా విని, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చట్ట పరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆరచవతీతీచస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రభాకర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల నిరసన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర గిద్దలూరు మున్సిపల్ కార్మికులు నిరసన తెలియజేయడం జరిగింది. సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మురళి మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న టి.విజయ అనే కార్మికురాలిపై అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ ఒక దళిత మహిళ అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషించడం సరైంది కాదని అన్నారు. టి.విజయ ఒంగోలు నగర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తున్నదని కార్మికుల సమస్యలపై ఉన్నత అధికారులకు రాయబారం నడపడాన్ని ఓర్చుకోలేని కొంతమంది అధికారులు విజయం అక్రమంగా పనిలో నుంచి ఆపడం ఆమెపై కేసు పెట్టడం సరైనది కాదని అన్నారు. అక్రమంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా టీ విజయను పనిలోకి ఆపాడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. వెంటనే ఆమెను పనిలోకి తీసుకోవాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు డి.రంగయ్య, ఐ.చంటయ్య, వి.ఏసు బాబు, పాపయ్య, నారాయణమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.



## 29న సుబ్రమణ్యేశ్వరస్వామి శాంతి కల్యాణం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొనిదెన గ్రామంలోని బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం వద్ద వేంచేసియున్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, ఈ నెల 29న పవిత్ర భీష్మ ఏకాదశి సందర్భంగా ఆరవ శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వహణ కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా గణపతి పూజ, కలశారాధన, శాంతికళ్యాణం కొనసాగుతుందన్నారు. వల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించడం ద్వారా భక్తులకు శుభాలు, సంతానం, ఆటంకాల నివారణ,శ్రేయస్సును కలిగిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇది విశ్వ శక్తుల ఐక్యతకు కూడా ప్రతీక. అవివాహితులు ఈ కళ్యాణం చూస్తే వారికి వివాహం, సంతాన భాగ్యం, కలుగుతుందనేది నమ్మకం. సర్పదోషం, కుజదోషం, తగ్గించడంతోపాటు, సంపద శాంతి, శ్రేయస్సు ,విద్యా సంబంధాలలో విజయాలు చేకూరుతాయని ప్రగాఢ విశ్వాసం. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా శాంతి కల్యాణాన్ని పేర్కొంటారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## పశుసంపద రక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం



పామూరు, మేజర్‌న్యూస్: పశుసంపద రక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశువుల ఆరోగ్యం అత్యంత కీలకం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయ పశువర్ధక శాఖ మంత్రి కింజారపు అచ్చమనాయుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో ఈ నెల నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొట్లగూడూరు పంచాయతీలోని అపమంబాపురంలో సోమవారం పశువులకు ఉచిత నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటపాటి రాజా, వెటర్నరీ అసిస్టెంట్ విజయ్ దుర్గ, చుంచు మాల్యాద్రి, పారా జనార్ధన్, పశువర్ధక శాఖ సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

## అనమనమూరులో చురుగ్గా అంకమ్మ తల్లి గుడి నిర్మాణం

కొరిశపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అనమనమూరులో సుమారు రెండు కోట్ల నిధులతో అంకమ్మ తల్లి గుడి నిర్మాణాన్ని గ్రామస్తులు చేపట్టారు కొంత టీటీడీ నిధులతో గ్రామస్తుల సహకారంతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో దేవాలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి



ఇప్పటికే దేవాలయ నిర్మాణము దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణము వంటగది పొంగలి గదుల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయని గ్రామస్తులు తెలియజేశారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి 20 లక్షలు ఎంపీలార్డ్స్ నిధుల నుంచి 20 లక్షలు ఇతర దాతల సహకారంతో పనులు చురుగ్గా సాగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.

# పీఆర్‌రోడ్ల, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

**రూ.46 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డు నిర్మాణం-జియోట్యాగింగ్ రెండు రోజుల్లో పూర్తి చేయండి**

**ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి - ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యం**

**హెల్త్ క్లినిక్ పనులు తక్షణమే చేపట్టాలి - స్థలం లేని చోట్ల వెంటనే కేటాయించేలా చర్యలు**

**మార్చి 15లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలి - పంచాయతీరాజ్ సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి**



చీరాల, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.46 కోట్ల వ్యయంతో రోడ్ల , సైడ్ డ్రైన్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చేపట్టిన ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి జియోట్యాగింగ్ ప్రక్రియను రెండు రోజులలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అత్యవసరంగా అవసరమైన హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. నిర్మాణానికి స్థలం లేని గ్రామాల్లో వెంటనే స్థల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అన్ని అభివృద్ధి పనులు మార్చి 15లోగా పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ పెంచాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యం ఇచ్చి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.గ్రామస్థులు తెలిపిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పలు సమస్యలను ఆయా శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ ఆదినారాయణ, ఏ ఈ లు దాసు, శాస్త్రి , ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిరెడ్డి గంగాధర్ అన్నారు. సోమవారం మండలంలోని మొటిపల్లి, పి.రాళ్లపల్లి తదితర సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ సరైన సమయంలో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సిబ్బంది ఆఫీస్ పనిపై బయటకు వెళ్లేటప్పుడు ఎక్కడికి వెళ్తున్నారో మూమెంట్ రిజిస్టర్లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో నక్ష బృందం పర్యటన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నక్ష కేంద్ర సర్వే బృందం సోమవారం ఒంగోలు నగరంలో పర్యటించింది. నక్ష పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నగరాలలో ఒంగోలు కూడా ఒకటి. ఈ ప్రాజెక్టు కింద ఒంగోలులో ఇటీవల సమగ్ర సర్వే నిర్వహించారు. ఇళ్లు, స్థలాలు సమగ్ర సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, మ్యాపుల తయారి ఈపథకం ఉద్దేశం. ఈసర్వే ఒంగోలులో పూర్తి అయ్యింది. ప్రస్తుతం మ్యాపుల తయారి జరుగుతోంది. ఈకార్యక్రమాన్ని పరిశీలించేందుకు కేంద్రం నియమించిన బృందం సోమవారం ఒంగోలులోని మారుతినగర్, రాజపానగల్ రోడ్డు ప్రాంతాలలో పర్యటించింది. ఆరెండు సచివాలయాల పరిధిలో నక్ష సర్వేకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. బృందంలో కేంద్రం నుంచి నక్ష ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బ్రిజేష్ సక్లాని, జిఐఎస్ టెక్నికల్ ఎక్సపర్ట్ మండవి మిశ్రా, అమరావతి డిఏంఏ కార్యాలయం నుంచి మరో నలుగురు సభ్యులు పాల్గొన్నారు. కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఏసిపి జడ్ సుధాకర్, టిపిఓ బాబురావులు కార్పొరేషన్ కార్యాలయంలో వారికి స్వాగతం పలికారు. నగరంలో జరిగిన నక్ష సర్వే వివరాలను కమిషనర్ వెంకటేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారులు నక్ష బృందానికి వివరించారు.

## మున్సిపల్ కార్మికుల విధులు బహిష్కరణ



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:

విధుల నుంచి తొలగించిన పారిశుధ్య కార్మికురాలు టి.విజయమ్మను తిరిగి విధులలోకి తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించారు. అన్నీ పారిశుధ్య డివిజన్‌ల పరిధిలో పనులు నిలుపుదల చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, జిల్లా నాయకులు రమేష్, కెర్నెపాటి శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం నిర్మాణానికి సహకరించండి

ఒంగోలు మేజర్ న్యూస్: ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర శుభ ప్రదం కమ్యూనిటీ భవనంలో ఆదివారం రాత్రి ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు నగరబ్రాహ్మణ పురోహిత బ్రహ్మలతో అర్చకులతో ఆత్మీయ సమావేశము ఏర్పాటు చేశారు. ముందుగా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం సివిల్ సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని ఒంగోలు నగరంలో చరిత్ర గలిగిన పురాతన శివాలయం భువనేశ్వరి సమేత పశుపతిశ్వర శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా ఒంగోలు పట్టణ పురోహిత, అర్చకలు వారి శక్తి కొలది ఈ శివాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి శివాలయానికి మీ సూచనలు సలహాలతో శివాలయం అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖ వేద పురోహితులు పాల్గొని మాట్లాడుతూ శివాలయానికి మా వంతుగా సూచనలను సలహాలతో పాటు ధన రూపేనా సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఉపాధ్యక్షులు మద్దులూరి హరిప్రేమనాథ్, కార్యదర్శి మహంకాళి శేషయ్య , సహాయ కార్యదర్శి భీమ శంకర శాస్త్రి, కోశాధికారి పూర్ణచంద్రరావు,కార్యవర్గ సభ్యులు మైనంపాటి సాయికుమార్, ముక్తి నూతులపాటి శ్రీనివాసులు, శివకుమార్, అకౌంట్ నరసింహారావు, ఆలయ మేనేజర్ నాగేశ్వరరావు,నగరపురోహితులుఅర్చకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, బస్‌షెల్టర్ పనులను పరిశీలించిన యారవ శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు బస్ షెల్టర్ ప్రారంభానికి చేపట్టిన ఏర్పాట్లను కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షుడు మార్నేని రామకృష్ణతో కలిసి సోమవారం పరిశీలించారు.నేడు సాయంత్రం రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతను భుజాన వేసుకున్న అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, గ్రామ టిడిపి నేతలతో కలిసి పనులను స్వయంగా ముందుండి నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, ఐటీడీపీ నాయకులు దండిబోయిన మల్లికార్జున పాల్గొన్నారు.

## యాక్టియల్‌షెడ్ పనులు పూర్తి చేయాలి

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: పల్లె పండుగ 2.0లో భాగంగా వెలిగండ్ల మండలంలో నిర్మిస్తున్న పశువుల షెడ్ పనులను సోమవారం పరిశీలించారు. రామగోపాలాపురం, రామ లింగాపురం, వెలిగండ్ల గ్రామాల్లో జరుగుతున్న పనులు పరిశీలించి



లబ్ధిదారులకు, ఉపాధి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఏపిఓ శ్రీనివాసనాయక్, ఇసి కోటిరెడ్డి, టిఎలు, ఎఫ్ఎలు ఉన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




# ఇంటర్ పరీక్షా ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి

## 27 నుంచి ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 23 నుంచి పబ్లిక్ పరీక్షలు

### ఆర్ఐఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు: కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు స్పష్టం చేశారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నందున అధికారులతో ఆయన సోమవారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలు, జిల్లాలోని పరిస్థితిని ఆర్ఐఓ ఆంజనేయులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వేల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ పరీక్షల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృతి చేసేందుకు ఆర్ఐవో కార్యాలయంలో మంగళవారం నుంచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, 08592 – 281275 మరియు 9502023072 నంబర్లతో కమాండ్



కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఆర్ఐఓ తెలిపారు.

**పరీక్షల నిర్వహణ ఇలా...**

ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉమ్మడిగానే పరిగణనలోకి తీసుకొని ఈ పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరుగుతాయి. జనరల్ ప్రాక్టికల్స్ కోసం 99 సెంటర్లు, ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం 34 సెంటర్లను ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్స్ పరీక్షలు నాన్ – జంబ్లింగ్ విధానంలో జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్స్ ఉంటాయి. ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం మొదటి సంవత్సరం 1939 మంది, రెండవ సంవత్సరం 1665 మంది హాజరవుతారు. జనరల్ ప్రాక్టికల్స్ విభాగంలో మొదటి ఏడాది ఏమీ ఉండవని, రెండో ఏడాది 9956 మంది హాజరవుతారని అధికారులు తెలిపారు. మొత్తంగా ప్రాక్టికల్స్ పరీక్షలకు 13,560 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పబ్లిక్ పరీక్షల కోసం 67 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. మొదటి సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 18,712 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1770 మంది హాజరవుతారు. రెండవ సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 20,735 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1539 మంది హాజరవుతారు. మొత్తంగా పబ్లిక్ పరీక్షలను 42,756 మంది విద్యార్థులు రాస్తారు. ఈ దృష్ట్యా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో రేణుక, ఆర్టీసీ సూపరింటెండెంట్ ఫణికుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి. రమణ కుమార్, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.




ఒంగోలు నగర అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్న
నిరంతర శ్రామికులు, ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
MLA Sir
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారు
శాసనసభ్యులు, ఒంగోలు
డా॥ కె. వెంకటేశ్వరరావు
కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ
ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు - సిబ్బంది, ఒంగోలు



## పశుఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:రాష్ట్రప్రభుత్వం పశురైతుల కోసం నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని డిజిపేట పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. సోమవారం మండలంలోని రేగులచెలక పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న నేటినుండి నెలాఖరు వరకు నిర్వహిస్తున్న ఉచిత పశుఆరోగ్య శిబిరాలను డాక్టర్ మునీర్, నాయకులు గోడపత్రికలు ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా పశు రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు అందులో భాగంగా ఉచిత పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, నాయకులు కుక్కా తిరపతయ్య, తులాబందుల ఈశ్వరయ్య, సిబ్బంది హనుమంత్, శివనారాయణ, రమణయ్య, విజయ్, నాగవేణి, పశు పోషకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన కమిటీలు నియామకం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ప్రకాశం జిల్లా ముస్లింల సమావేశం చీమకుర్తిలో స్థానిక భాష కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ .రఫీ పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీలు ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐదు జిల్లాలు మార్కాపురం జిల్లా, ప్రకాశం జిల్లా, నంద్యాల జిల్లా,పల్నాడు జిల్లా, కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా డాక్టర్. షేక్ ఖాదర్ భాషా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మహమ్మద్ వహీద్ ను మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా ఎం.ఆర్.కె.భాషను ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా షేక్ ఖయ్యూంభాషా నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ అహ్మద్ జానీని చీమకుర్తి టౌన్ అధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషాను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు

## మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలి. ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి అని సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమంలో భాగంగా చీమకుర్తి మండలం పల్లమల్లి గ్రామంలో ఇంటింటా కరపత్ర ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ నేడు మోడీ ప్రభుత్వం రద్దుచేసి కొత్త చట్టాన్ని తెచ్చింది ఇది కేవలం భూస్వామ్య వర్గం, కార్పొరేటర్ కంపెనీలకు ఉపయోగపడేదని 40 శాతం నిధులు రాష్ట్రాల మీద వేసి కేంద్రం తప్పు ఉంటుందని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేవనే కారణం తోటి ఉపాధి పనులు తగ్గించే అవకాశం ఉందని బిల్లులు సకాలంలో చెల్లించలేని పరిస్థితి వస్తూ క్రమేనా ఉపాధి హామీ చట్టమే నిర్వీర్యంపోయే విధంగా మార్పులు చేశారని దీని వెంటనే వెనుక తీసుకొని పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు ఎం.అంజయ్య గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 23న ఓఎంసి కౌన్సిల్ సమావేశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఈనెల 23వతేదిన ఉదయం 11గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించనున్నట్లు మేయర్ గంగాడ సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 సంవత్సరం బడ్జెట్ అంచనాలు ఆమోదానికి సంబంధించి ఈసమావేశంలో చర్చ ఉంటుందని పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

**18 నెలల్లో 90 కోట్లతో రోడ్ల నిర్మాణం**

**30 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం**

**ఏల్చూరులో 132 సబ్‌స్టేషన్ల నిర్మాణం**





సంతమాగులూరు మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే గాక దేశంలోనే సంక్షేమ పథకాల సృష్టికర్తగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చరిత్ర సృష్టించారని కారణజన్ముడిగా జన్మించిన ఆయన ప్రజలలో రాముడిగా కృష్ణుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ఫతేపురం కొప్పరం గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహాలను ఆయన ప్రారంభించారు" సమాజమే దేవాలయం - పేద ప్రజలే దేవుళ్ళు " అనే నినాదంతో 1982 శతకంలో దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టించారని ఆయన గుర్తు చేశారు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం మహిళలకు ఆస్తిలో సమభాగం పేదలకు పక్కా ఇల్లు బీసీ ఎస్సీ ఎస్టీలకు గురుకుల పాఠశాలలో ఏర్పాటు వంటి ప్రజా సంక్షేమ పథకాలను చేపట్టి పేద ప్రజలకు విద్యను అందుబాటులోకి తెచ్చారని ఆయన గుర్తుచేశారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఏడు సబ్‌స్టేషన్ల నిర్మాణం చురుగ్గా సాగుతుందని ఏల్చూరులో 132 సబ్ స్టేషన్ నిర్మాణ పనులు సరిగ్గా సాగుతున్నాయని ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం జరిగితే మండలంలో ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం జరగకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా చేయవచ్చునని ఆయన తెలిపారు 18 నెలల్లో 90 కోట్ల నిధులతో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి చేపట్టామని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని యువత ఉద్యోగాల కోసం హైదరాబాదు బెంగుళూరు వంటి నగరాలకు వెళ్ల కుండా మన రాష్ట్రంలోనే పలు సంస్థలను ఏర్పాటు చేస్తున్నాడని రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్లో సాఫ్ట్వేర్ రంగం వివిధ కంపెనీల పెట్టుబడులతో రాష్ట్రం ముందుకు దూసుకుపోతున్నదని ఆయన అన్నారు. త్వరలో మన మండలంలోని మామిళ్ళపల్లి కుందూరు గ్రామాలలో సోలార్ ప్యానల్ తయారీ పరిశ్రమ సుమారు వెయ్యి ఎకరాలలో నిర్మాణం చేపట్టబోతున్నామని తద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతా యని ఈ ప్రాంతంలో పారిశ్రామిక సంఘం అభివృద్ధి చెందుతుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు చేపూరి వాసు రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు, అయినాల గోపి మొగిలి సుబ్బారావు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల అందించిన కీసర రమణారెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందువ నాగులవరంలో సంక్రాంతి పర్వదినమైన సందర్భంగా నాగులవరం యువత ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సీజన్ 2 నిర్వహించారు. ఈపోటీల్లో40 టీమ్‌లు పాల్గొన్నాయి. సోమవారం ఫైనల్ మ్యాచ్లో నాగులవరం టీం, పందువ పోటీ పడగా నాగులవరం టీం గెలుపొందింది ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి అందించినటువంటి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రెండవ బహుమతి దాత వెలిగండ్ల మండలం టిడిపి నాయకులు రావి శ్రీనివాసులు, మూడవ బహుమతి నాగులవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాజులు శ్రీను, నాలుగో బహుమతి ముక్కు పిచ్చిరెడ్డి ఈ టీంకి కప్పులు అందజేసిన వారు వెలిగండ్ల మండలం ఐ టిడిపి ఉపాధ్యక్షుడు కేసర రవి, ఫైనల్ మ్యాచ్‌కి అన్నదానం అందజేసినవారు టిడిపి సీనియర్ నాయకులు కట్టుకూరి మదర్ టీంకి జెర్సీలు మండల రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల రైతు అధ్యక్షులు కేసరి రమణ రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములు సహజమే యువతను మద్యం దురాలవాట్లకి పోకుండా మానసిక ఉల్లాసాన్నిచ్చేటువంటి ఆటలని ఆడాలని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపీ అధ్యక్షులు కాజా, మండల రైతు ఉపాధ్యక్షుడు కటుకూరి మాధర్, నాగులవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాజుల వెంకటేశ్వర్లు, ముక్కు పిచ్చిరెడ్డి, టీ.నారాయణ, కల్లు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా నివాసాలు జోలికిరావొద్దు: తేళ్ళ విజయ్‌కుమార్



**'మీకోసం'లో అంబేద్కర్ నగరవాసులు వినతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏళ్ల తరబడి నివాసాలు ఉంటున్న మా ఇళ్ల జోలికొస్తే ఊరుకోమని, మాకు న్యాయం చేయాలని నవ్యాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ నగరవాసులు ప్రకాశం భవనం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం 'మీకోసం' అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లూరి విజయ కుమార్ మాట్లాడుతూ 10వ డివిజన్ ఫరిధిలోని అంబేద్కర్ నగర్‌లో దాదాపుగా 40 సంవత్సరాల నుంచి అక్కడే నివాసం ఉంటూ కూలి పని చేసుకొని కొన్ని కుటుంబాలు ఉంటున్నాయి. నాగేంద్రమ్మ, తేళ్ళ సునీత, తేళ్ళ సూర్య ప్రకాష్, కొన్ని కుటుంబాలు ప్రస్తుతం నివాసం ఉంటున్నారు. టిఎస్ఎన్‌వో - 852వ సర్వే నెంబర్‌లో గల మధుసుధన్ రావు కొంతమంది 1996వ సంవత్సరం లో రిజిస్ట్రేషన్ ల్యాండ్ కొనుక్కున్నారు. ఇప్పటి వరకు మా నివాసాలు వైపు దారి ఉందని ఏ అధికారిని గాని ఎవరిని గాని అడగలేదు. దళితులమనే అక్కసుతో అధికారులతో చేతులు కలిపి మా నివాస భూములు ను ఎలాగైనా లాక్కోవాలని వాళ్లకి దారి కావాలని మమ్ములను మానసిక క్షోభకు, మానసిక వేదనకు మా కుటుంబాలను రోడ్డున పడేయ్యటానికి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూముల జోలికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మమ్మల్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని, వారికి అండగా నిలిచిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేళ్ళ శ్యాంసన్, సూర్య, బుజ్జి, కోటయ్య, బాధిత మహిళలు పాల్గొన్నారు.



## క్రికెట్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని పాటిమీద పాలెం గ్రామంలో దర్నాసిచంద్, డా. బి.ఆర్. అంబేద్కర్, బొమ్మాజీ దానం (రిటైర్డ్ ఐఏఎస్) మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి పాటిమీదపాలెం అంబేద్కర్ యూత్ మరియు రెండవ బహుమతి పల్లమల్లి జట్లులకు బహుమతులను సంతనూతలపాడు శాసనసభ్యులు బి. ఎన్.విజయ్‌కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, రాష్ట్ర జనసేనపార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, యడ్లపల్లి రాంబ్రహ్మం, జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము, మండల సెక్రటరీ ఇస్త్రార్ల ఏడుకొండలు, ఏ.ఎం.సి.,డైరెక్టర్ కొనిజెటి ధనుష్, సాయి,దరిమడుగు నాగరాజు, నూనె అనుదీప్, ముత్యాల సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి మూడు రోజులు జైలుశిక్ష

పంగులూరు, మేజర్‌న్యూస్: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన కేసులో ఒక వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష పడినట్లు జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అన్నారు. జె.పంగులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ఒక వ్యక్తినీ తనిఖీ చేయగా అతనికి ఆల్కహాల్ శాతం 241యంజి వచ్చిందన్నారు. అతనిని అద్దంకి పిడిజె కోర్టులో హాజరు పరచగా జడ్జి బి.అఖిలా వ్యక్తికి 3రోజులు జైలు శిక్ష విధించారని, అతనిని రిమాండ్ నిమిత్తం ఒంగోలు జిల్లా కారాగారమునకు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.వినోద్‌బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సెయింట్ అన్స్ కాలేజ్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్థానిక సెయింట్ అన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జె.ఎన్.టి.యు. కె సెంట్రల్ జోన్ క్రికెట్ మెన్స్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని రాబోయే గెలుపుకు స్ఫూర్తిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. యువత విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ప్రతిభను చాటాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం తొలి మ్యాచ్‌లో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ 83 పరుగులు చేయగా, వి.కె.ఆర్ &



వి.యన్.ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ, గుడివాడ జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జె.ఎన్.టి.యు. కె పరిధిలోని 51 కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేటపాలెం లైబ్రరీకి ఫోటోగ్రఫీ పుస్తకాల విరాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారికి ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి, చీరాల కెమెరా క్లబ్ సంయుక్తంగా వేటపాలెంలోని సారస్వత నికేతనం గ్రంథాలయానికి ఫోటోగ్రఫీకి సంబంధించిన తెలుగు, ఇంగ్లిష్ భాషల్లోని 200 పుస్తకాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీ వల్లి మాట్లాడుతూ, లైబ్రరీకి వచ్చే పాఠకులు ఈ పుస్తకాలను చదివి ఫోటోగ్రఫీపై అవగాహన పెంచుకుంటారని తెలిపారు. ఫోటోగ్రాఫర్లకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ఫోటోగ్రఫీకి సంబంధించిన పురాతనమైన పుస్తకాలు దొరకడం అరుదని పేర్కొన్నారు. అలాంటి విలువైన పుస్తకాలను వేటపాలెం లైబ్రరీకి అందించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి, చీరాల కెమెరా క్లబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి వైస్ ప్రెసిడెంట్ శంఖం సురేష్, చీరాల కెమెరా క్లబ్ జాయింట్ సెక్రటరీ డా. నాగరాజు పి.వి.యస్, శంఖం మహేష్, ఉడతా భాస్కర్ రావు, కిషోర్, తాటికొండ రామారావు, వీర సాయి తదితరులతో పాటు చీరాల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## 21న నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు ఆటల పోటీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ఈనెల 21వ తేదీ సంతనూతలపాడు మండలంలో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు క్విజ్, వ్యాచరచన, డిబేట్, తదితర పోటీలు జరగనున్నట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కె.మాధురి పేర్కొన్నారు. ఒంగోలులోని కలెక్టరేట్ నందు గల కె.కె.ఆర్.సి. తన కార్యాలయం నందు సోమవారం జరిగిన సంతనూతలపాడు నియోజకవర్గస్థాయి తాహసిల్దార్లైన ఏ.ఈ.ఆర్.ఓ.లకు జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 27వ తేదీన అన్ని కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇ. ఆర్.ఓ. మాధురి పేర్కొన్నారు. రాష్ట్ర సీఈవో, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క థీమ్ నా భారత్ నా ఓటు ట్యాగ్ లైన్ భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువు పౌరుడుగా నిర్ణయించడమైనట్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి వెల్లడించారు. ఈనెల 21వ తేదీన సంతనూతలపాడు మండలంలో జరిగే నియోజకవర్గస్థాయి పోటీల్లో గెలుపొందిన వారు ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత లభించునని ఆమె తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలు జిల్లా స్థాయిలో పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు లైన్ ఆయా మండలాల తాహసిల్దార్లు ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, ఆర్.బ్రహ్మయ్య, కె.ప్రవీణ్ కుమార్, వేమూరి ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు తర్లుపాడు మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈశిబిరాలునిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం (జనవరి19) తాడివారిపల్లి గ్రామంలో పశు వైద్యాధికారి డా.డి.విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి డా.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు, సన్నజీవాల కాపరులు తమ జీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేగ దూడలు, పశువులు, గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాగించారు.



గర్భకోశవ్యాధులు కలిగిన పశువులను గుర్తించి, వాటికి తగు చికిత్స అందిం చారు. ఈ ఒక్కరోజే గ్రామంలోని 37పశువులు దూడలకు, 2540 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు. రైతులకు పశు బీమా పథకం గురించి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బి. త్రినాధ్ రెడ్డి, నాగేండ్లమూడుపు ఏహెచ్ఎ జి.పుణ్యవతి, గ్రామ రైతులు, సన్నజీవాల కాపరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురంను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఉదయం 8:30 ని.లకు పాఠశాలకు చేరుకొని,



పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పదవ తరగతి స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. వారు ఉపాధ్యాయులతో, పదవ తరగతి విద్యార్థుతో మాట్లాడి, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించి, తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక జరిగే తీరుతెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊరే రాధాకృష్ణను అడిగి, వివరాలు తెలుసుకొని మెచ్చుకున్నారు. అనంతరం ప్రార్ధనా ప్రాంగణంలో జరిగే ప్రార్ధనలో పాల్గొని, ప్రార్ధన జరిగే విధానమును చూసి సంతోషించారు. ఆ తర్వాత పాఠశాలలో గల గ్రంథాలయమును సందర్శించి, అందలి పుస్తకాలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకున్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేయాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయిలో జనసేన నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని మండల జనసేన నాయకులు అన్నారు. సోమవారం సిఎస్ పురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటిరాజా ఆధ్వర్యంలో



మండల స్థాయి నాయకులు అభిమానుల సమావేశంలో జనసేన అభివృద్ధికి చేపట్టవలసిన అంశాలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా మండలంలో జనసేన పార్టీ తరపున వార్డు, బూత్ స్థాయి ఇంచార్జిలకు ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 15వతేదిలోగా 9900715050 ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని జనసైనికులకు మండల నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జానపాటి రాజా, సంగిశెట్టి కిషోర్, వి.మౌలయ్య, ఊసా శ్రీను, వి.సుబ్బారాయుడు, పార్ల రాంబాబు, పసుపులేటి పవన్, యస్.సాయి, జనసైనికులు పాల్గొన్నారు.



## సాల్మన్ ధనరాజుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం పరిధిలోని అమృతలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన బోరుగడ్డ సాల్మన్ ధనరాజు(62),ప్రభుత్వ ఉపాధ్యాయులు,అనారోగ్య కారణాల వల్ల ఈరోజు సాయంత్రం కన్నుమూశారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ధనరాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు,మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మంత్రి అనగాని సోదరుడ్ని కలిసిన ప్రాజెక్టు డైరెక్టర్ సింగయ్య

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అన గాని శివప్రసాద్‌ని సోమవారం బాపట్ల జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సింగయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు.



## దేవస్థానం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ నియామకం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: దక్షిణ సింహాచల క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ కమిటీని సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ నూతన పాలకమండలి చైర్మన్‌గా సన్నిబోయిన శ్రీనివాసులు, బోర్డు సభ్యులుగా పెద్దిశెట్టి ప్రమీలాదేవి, శీలం సుమబాల, పర్ణశాల సిద్ధార్థ కృపాసాగర్, మద్దసాని లక్ష్మయ్య, గొల్లపోతు బాల కోటమ్మ, వాసిపల్లి శ్రీనివాసులు, కుంచాల రమణయ్య, అంబటి కోటేశ్వరమ్మ, పొట్లూరి బాల కోటేశ్వరరావు, కొంజేటి వెంకట కవితా దేవి బోర్డు సభ్యులుగా నియమించారు. ఆలయ చైర్మన్‌గా తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావులకు సన్నె బోయిన శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్తు టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ రెగ్యులేటరీ ఆధ్వర్యంలో వినియోగదారుల విద్యుత్ టారీఫ్ రేట్లు నిర్ణయించడానికి ఈనెల 22, 23, 27 తేదీల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈ ఈ పాలగిరి శ్రీనివాసులు తెలిపారు. 20న తిరుపతిలో 22, 23 తేదీలలో విజయవాడలో 27న కర్నూల్ లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు ఈఈ తెలిపారు. దర్శి డివిజన్ కార్యాలయం నుండి వినియోగదారులు తమ అభిప్రాయాన్ని చెప్పుకునే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10:30 నుండి 1:00 వరకు వ్యక్తిగతంగా అభిప్రాయాలను తెలియజేయవచ్చునని, రెండు గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు అభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు. ఏపీ ఈ ఆర్ సి వెబ్సైట్లో కూడా తమ అభిప్రాయాలను తెలియజేయువచ్చునని అన్నారు. తమ అభిప్రాయాలను తెలియజేయాలను కునేవారు డివిజనల్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు 9491065264 ఫోన్ చేయాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ క్లినిక్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల భూమి సమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ క్లినిక్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారశీ గ్రామ రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల భూమి సమస్యలు, ఇతర రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ క్లినిక్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూమి తగాదాలు, పట్టా పుస్తకాలు, రీ సర్వే తదితర అంశాలపై అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. అర్జీదారులకు రసీదుతో పాటు సమస్య పరిష్కారానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను కూడా అందజేస్తామని తెలిపారు.


జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న
నిత్య విజయాన్వేషి, సహృదయుడు,
సేవాతత్పరులు, ఒంగోలు నియోజకవర్గ
డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
పోకూరి రవీంద్రబాబు
మండల పార్టీ అధ్యక్షులు,
జరుగుమల్లి
పోటు శ్రీనివాస
మురళీబాబు
టీడీపీ పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు
గాలి సందీప్
గ్రామ సర్పంచ్,
వర్ధినేనివారిపాలెం
నరాల సోమయ్య
టిడిపి ప్రధాన కార్యదర్శి
జరుగుమల్లి
చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు
టిడిపి అధ్యక్షులు, పచ్చవ
గుండపనేని
వెంకటేశ్వరరావు (జివి)
పి.ఏ.సి.ఎస్. ఛైర్మన్, చిరుకూరపాడు
పేముల విజయనిర్మళ
ఏ.పి. నాటక అఖాడమీ డైరెక్టర్
రావిపాటి శేషయ్య
సాంస్కృతిక విభాగం అధ్యక్షులు

# సమాజాన్ని చైతన్యపరచిన అభ్యుదయవాది యోగి వేమన: ఎస్పీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**



తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచిన అభ్యుదయవాది యోగి వేమన అని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, అసమానతలను తన పద్యాల ద్వారా ప్రశ్నించిన గొప్ప సామాజిక సంస్కర్త యోగి వేమనని పేర్కొన్నారు. చదువురాని వారికి కూడా సులభంగా అర్థమయ్యేలా వేమన పద్యాలు ఉంటాయన్నారు. తెలుగు సాహిత్యంలో వేమన ఒక గొప్ప తత్వవేత్త, కవి, యోగిగా ప్రసిద్ధులయ్యారన్నారు. విశ్వదాభిరామ వినురవేమ అనే ముక్తపదంతో ప్రసిద్ధమైన ఆయన పద్యాలు నేటికీ తెలుగువారికి మార్గదర్శకంగా నిలుస్తు న్నాయన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు వేమన జీవితం ఆదర్శమని తెలిపారు. వేమన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి పి.విజయసారథి, ఎస్ఐ 2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కె.భుజంగరావు, పిజిఆరచవతీతీచస్ సెల్ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంతరాజు మృతికి సంతాప సభ నిర్వహించిన జిల్లా ప్రెస్ క్లబ్

బాపట్ల, మేజర్‌న్యూస్: మీడియా మిత్రుడు సోదరుడు విశాలాంధ్ర జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత రాజు ఇటీవల రోడ్డు ప్రమాదాశిలో అకాల మరణం తోటి మీడియా మిత్రులందరినీ కలిచి వేసిందని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక ఎన్జీ హోమ్ ఆవరణలో ప్రశాంత్ రాజ్ మృతికి సంతాప సభ నిర్వహించారు. సందర్భంగా ప్రశాంత్ రాజు మృతికి రెండు నిమిషాలు మీడియా మిత్రులందరూ మౌనం పాటించారు. అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తోటి మీడియా మిత్రులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని మి మీద ఆధారపడి ఒక ఫ్యామిలీ ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో మీడియా మిత్రులు పాల్గొన్నారు .



## జల్ జీవన్ మిషన్ పథకం పనుల పరిశీలన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీలోని దర్వేష్‌పాలెం, కోసూరివారిపాలెం అలాగే బావాజీ పాలెం పంచాయతీలోని గవినివారిపాలెం గ్రామాలలో జల్ జీవన్ మిషన్ పథకం కింద చేపట్టనున్న తాగునీటి సరఫరా పైప్ లైన్ పనులను సోమవారం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణతో కలిసి ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రామకుమార్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేసి శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులు చేపడుతోందని తెలిపారు. గ్రామాల్లో పైపులైన్ల ఏర్పాట్లు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల వంటి పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా అందిస్తామన్నారు. బొమ్మిడి రామకృష్ణ మాట్లాడు తూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తూ సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీనివాసరావు, టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు జిలానీ, రబ్బానీ, షేక్ మీరా, మురళి, వాసు, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నితిన్ నబీన్ నామినేషన్‌కు బిజెపి ఏపి నాయకులు




బాపట్ల, మేజర్‌న్యూస్: బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తున్న నితిన్ నబిన్ కు మద్దతుగా ఏపీకి చెందిన భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఢిల్లీకి తరలి వెళ్లారు. ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్,కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్టీ జనరల్ సెక్రటరీ రమేష్ తో కలిసి ఢిల్లీకి వెళ్లి నితిన్ నబీన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా నామినేషన్ వేస్తున్న కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా నితిన్ గడ్కరి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో విజయవంతం చేశారన్నారు. జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక కాబోతున్న నితిన్ నబీన్ ను అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక కలిసి అభినందనలు తెలిపారు. ఆయన సారథ్యంలో దేశంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఏపీలో రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అయ్యేవిధంగా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని నితిన్ నబీన్ కు అన్నం సతీష్ వివరించారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాలలో వేమన జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: సామాన్యుడి భాషలో పద్యాలు అల్లి, సాహిత్యం ద్వారా సామాజిక రుగ్మతలను నివారించవచ్చని తన ఆటవెలది పద్యం ద్వారా ఋజువు చేసి విశ్వదాభి రామ వినుర వేమ అను పద్య మకుటానికి ప్రజాబాహుళ్యంలో చిరస్మరణీయమైన స్థానాన్ని కల్పించిన యోగి వేమన పద్యాలు తెలుగు సాహిత్యానికి తరగని సంపదని, తరతరాలుగా అవి యువతరానికి ఆదర్శనీయమైన వ్యక్తిత్వ వికాస పాఠాలుగా చైతన్యం కలిగిస్తున్నాయని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అన్నారు. తెలుగు వేమన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఆర్.కోటేశ్వర రావు, డా ఎం.రమాదేవి, డా.టి. మధుమతి, డా.కె.సుశీల, డా.వి.ప్రసన్న కుమారి, డా.టి. శ్రీనివాస రావు, డా.జి.విజయ్ కుమార్, డా. షేక్ అబ్దుల్ సలామ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలకు తావులేకుండా ముందస్తు కట్టడి: సిఐ



పామూరు, మేజర్‌న్యూస్: నేరాలకు మూలంలోనే అడ్డుకట్ట వేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ప్రజల భద్రతే మా బాధ్యత అని సీఐ మాకినేని శ్రీనివాసరావు అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని అంకాలమ్మ వీధి, విరాట్ నగర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లు, గ్రామ శివారులు, ముఖ్య కూడళ్లు, పలు దుకాణాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నేరాల నివారణ, అక్రమ కార్యకలాపాలపై ముందస్తు నియంత్రణ చర్యలలో భాగంగానే ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు సిఐ మాకినేని శ్రీనివాసరావు తెలిపారు. తనిఖీల సమయంలో వాహన పత్రాలు లేని 13 బైకులు, రెండు ఆటోలు గుర్తించి సీజ్ చేసినట్లు సీఐ వెల్లడించారు. వాహనాలకు సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై అనూక్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడటమే లక్ష్యంగా ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్‌సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షకు 241 మంది

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్.సి.సి క్యాడెట్స్‌కు నిర్వహించిన ఏ సర్టిఫికెట్ పరీక్షకు 241 మంది క్యాడెట్స్ హాజరయ్యారు. 23 ఆంధ్రా బెటాలియన్‌కు చెందిన పర్చూరు డివిజన్‌లోని 6 ఉన్నత పాఠశాలల నుండి క్యాడెట్స్ పరీక్ష రాసేందుకు వచ్చారు. ఆర్మీ స్టాఫ్ సుబేదార్ సుభాష్ చందర్, హవాల్‌దార్లు షంషేర్‌సింగ్, సుభాష్ పునియాలు వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్లు కె.శ్రీనివాసరావు, అంకరాజు, ఎ.శ్రీమన్నారాయణ, ఎన్.బాజీవలి, అనీల్‌కుమార్, హరిబాబు, పి.బాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు"వాసమాంబా.. పాహిమాం,కన్యకాంబ. .రక్షమాం"అనే నామాలతో అర్ధ ఏకాహ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమాల నిర్వహణను బూర్లె అరుణకుమారి మరియు దేవస్థాన మహిళా కమిటీ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ రెండవ రోజైన మంగళవారం అమ్మవారికి కన్నెపిల్లలచే బిందుతీర్థం అనంతరం సామూహిక కుంకుమ పూజ మంత్రపుష్పం నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## విద్యార్థులకు పౌష్టికాహారం, పరీక్షా సామగ్రి వితరణ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు 30 మంది ఎన్సిసి విద్యార్థులకు పౌష్టికాహారం,పెన్నులు ప్యాడ్లతో కూడిన కిట్లను అందజేయడం జరిగింది. విద్యార్థులందరూ పెటేరులోని మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో జరగనున్న ఎన్సిసి గ్రేడ్ ఎ పరీక్షకు హాజరు కానున్నారు.ఈ సామగ్రిని వెల్లటూరు కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పి. గోవిందరాజు మరియు భట్టిప్రోలు కె.వి హోమియో క్లినిక్ వైద్యులు కే శివరామకృష్ణ సంయుక్తంగా సమకూర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి కే కుటుంబరావు విద్యార్థులకు సైనిక కవాతు-మాక్ డ్రిల్-వెపన్ హ్యాండ్లింగ్ విధానంలో ఆచరించవలసిన మెలకువలను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కే అరుణకుమారి ప్రసంగిస్తూ భావిభారత పౌరులుగా ఆర్మీ-నేవీ- ఆర్టిలరీ-విభాగాలలో సేవలందించేందుకు ఈ ఎన్సిసి పరీక్ష విద్యార్థులకు గేట్ పాస్ వంటిదని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కట్టుపల్లి ఆనందబాబు పాల్గొన్నారు.

## విద్యుత్తు వినియోగదారుల ప్రజాభిప్రాయ సేకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ టారిఫ్ పై ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్.ఈ. శ్రీ గువ్వల అంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 4.30 వరకు అభిప్రాయ సేకరణ ఉంటుందని వివరించారు. ఈ నెల 20వ తేదీ తిరుపతి, 22, 23 తేదీలలో విజయవాడ, 27న కర్నూలు నుంచి అభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందంగా ఉందని మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదన్నారు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దీన్, బేబీ రాజ్, మోహన్ కుమార్, గౌస్, లక్ష్మణాచారి, ఇమామ్ హుస్సేన్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## దళితులకు న్యాయం చేయండి: ఎమ్మార్పీఎస్

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిధిలోని శివంగులపాలెం గ్రామంలో గ్రామానికి చెందిన ఇరువురు రైతులు రహదారి వెంట నివసిస్తున్న దళితుల గృహాలను నిర్ధాక్షిణ్యంగా జెసిబి లతో,పోలీసులు సమక్షంలో తొలగించిన విషయంపై సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాట్లాడుతూబాపట్ల జిల్లా,కనగాల గ్రామానికి చెందిన జొన్న రాము,జొన్న వెంకటేశ్వరరావు అనే బిసి వర్గాలకు చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమంగా,దౌర్జన్యంగా దళితుల గృహాలను అక్రమంగా సుమారు 50 మంది పోలీసుల సమక్షంలో మాదిగ కులానికి చెందిన వారి ఇళ్లను కూల్చివేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి దోషులపై చర్యలు తీసుకొని,బాధితులకు సత్వర న్యాయం అందించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి లక్ష్మీ నరసయ్య,నల్లూరి కిషోర్, నన్నెపాముల నాగేశ్వరరావు,కే కళాకార రావు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కొత్త ఉపాధి చట్టాన్ని ఐక్యంగా అడ్డుకుందాం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మన రాష్ట్రానికి కోట్ల మంది పేదలకు నష్టం చేసే కొత్త ఉపాధి చట్టాన్ని ఐక్యంగా అడ్డుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. మైనంపాడు గ్రామంలో కరపత్రాలు పంపిణీలో పాల్గొని మాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా పథకం పేరు మార్చి మత వివాదాన్ని సృష్టించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చేటువంటి నిధులు తగ్గించి రాష్ట్రాలపై భారం మోపుతుందని అన్నారు. దీని కారణంగా పనులు కోల్పోయి గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగు తాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు ప్రయోజనాలు కల్పించడం కోసం కొత్తలో భాగమే. ఉపాధి హామీ పనిని రక్షించుకోవడానికి పాతపథకాన్ని అమలు చేయాలని భవిష్యత్తులో జరిగే ఆందోళనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కరపత్రాలు పంపిణీ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు నాయకులు కరిచేటి హనుమంతరావు, గుండవరపు వెంకటసుబ్బారావు, షేక్ నాయబ్, కొండ్రాజు జయరాం తదితరులు పాల్గొన్నారు.

# పేటేరులో ఉచిత పశు వైద్యశిబిరం





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశువులకు అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. సోమవారం పేటేరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయం తర్వాత పాడిప ఆధారపడి జీవిస్తారని పశువులలో వాతావరణ మార్పుల వల్ల అనేక వ్యాధులు ప్రబలుతాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉచిత వైద్య శిబిరాలు పెట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరామన్నారు. ఫస్ట్ సమర్థ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి నాంచారయ్య మాట్లాడుతూ ఈ నెల 31 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని తమ పశువులను పరీక్ష చేయించి మందులను వాడి వాటి కట్టుదలకు కృషి చేయాలని కోరారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శిబిరాల ద్వారా ప్రతి గేదెను పరీక్షల నిర్వహించి వాటికి పౌష్టికాహారం అందించే విధంగా మందులను అందించి రైతులకు మరింత లాభదాయకంగా ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో ఆవులు గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స వ్యాధి నిరోధక టీకాలు పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గుర్రం మురహరీరావు, కనపర్తి రవికిరణ్,రేపల్లె మండల వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్,టీడీపీ నాయకులు ఆరేపల్లి. నాగరాజు, వీరబాబు, గ్రామ పంచాయతీ సెక్రటరీ బొర్రా ప్రసాద్, రైతు సోద రులు, సిబ్బంది ఆరోగ్య వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## రోడ్డు బాధితులకు సహాయం చేసేవారిని ప్రోత్సహించండి



బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిని ప్రోత్సహించండి హాస్పిటల్ సిబ్బందిని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి కోరారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం బాపట్ల, చీరాల ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద రవాణా శాఖ అధికారులు హాస్పిటల్ సిబ్బందికి "రహ్ వీర్" ల రక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు సహాయపడేవారిని రహ్ వీర్ లు గా గుర్తిస్తారని, వారిని బాధితులను హాస్పిటల్ నందు చేర్పించే సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా ఉండేదుకు మోటార్ వాహనముల చట్టము సెక్షన్ 134 ఎ ద్వారా రక్షణ కల్పించబడినదని తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది గాని, పోలీస్ వారు గాని రహ్ వీర్ లను, వారు స్వచ్ఛందంగా తెలియ జేస్తే తప్ప, పేరు చిరునామా తెలుపమని వత్తిడి చెయ్యరాదని, వారు బాధితులను హాస్పిటల్ నందు చేర్చిన వెంటనే అచ్చటి నుండి వెళ్లిపోవుటకు ఎటువంటి అభ్యంతరం పెట్టరాదని తెలిపారు. రహ్ వీర్ లకు రూ. 25,000/- నగదు బహుమతి కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ విషయాలను తెలియచేసే గోడ పత్రికలను ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు, సిబ్బంది బాపట్ల, చీరల లో గల వివిధ హాస్పిటల్స్ నందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, బి. కిషోర్ బాబు, కె. రవినాయక్, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .




## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు లాంటిదని మేము సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. సోమవారం వేమూరు అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహల నిర్మూలలపై తలులకు అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాల లోపు వివాహాలు జరపటం చట్టరీత్యా నేరమన్నారు. చిన్నవయసులో గర్భం దాల్చడం వలన రక్తహీనత వస్తుందన్నారు. రక్తహీనత వలన అవయవాల ఎదుగుదల ఉండదన్నారు వారి వివాహాలు జరిపిస్తే లేక పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. ఆడపిల్లల బలపడితేనే వారు మానసికంగా అభివృద్ధి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని డిజిపేట గ్రామంలో గ్రామపెద్దల సహకారంతో గ్రామ ప్రముఖుల అధ్వర్యంలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు విజయవంతంగా ముగించారు. ఈసందర్భంగా క్రికెట్ పోటీలు,ముగ్గుల పోటీలు, భజనలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా చెక్కభజన ప్రధమబహుమతి దాత పావలి తిరపతయ్య సహకారంతో 30,116 బంకా మాలకొండయ్యకు ద్వితీయ బహుమతి దాతలు చెవులపెద్దయ్య కుమారుల సహకారంతో 20,116 యరగొర్ల జయరాములు రావెళ్ల వెంకటేశ్వర్లుకు అదేవిధంగా డిజిపేట వెంకటేశ్వర కోలాటం బృందానికి 30,116 కిష్టంనాయునిపల్లె యాదవసంఘం సహకారంతో పండ్రభజనలోబహుమతి దాతలు యం.పొలయ్య కుమారుల సహకారంతో 25,116 సమ్మనరమేష్ కు,కులుకుభజనలో డీజీపేట గ్రామకమిటీ సహకారంతో బాలాయిపల్లె రవికి 25,116 అందజేశారు. అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నందు ప్రధమబహుమతి దాత డాక్టర్స్ ఫార్మసీ అధినేత డాక్టర్ తులాబందుల చలమయ్యనాయుడు సహకారంతో 40,116 రూపాయలు డిజిపేట గౌస్ బ్రదర్స్ జట్టు, రెండవ బహుమతిదాత గంజరపల్లి వెంకటేశ్వర్లు,ఉర్లగంటిశ్రీనివాసులు సహకారంతో 30,116 డిజిపేట బ్లూస్టార్ రాక్స్ జట్టు,మూడవ బహుమతిదాత మాజీసర్పంచ్ కువ్వరపు యాకోబు సహకారంతో 20,116 పామూరు సైలెంట్ కిల్లర్స్ జట్టుకు అదేవిధంగా పాటకచేరికి పెదకాపు పావలి తిరపతయ్య, సంకతాల సుబ్బయ్య నాయుడు, ఏ.వెంకటరావు, ఏ.మల్లికార్జున, ఏ.నాగార్జున సహకరించినట్లు, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు గ్రామపెద్దలు బహుమతులు అందజేసి అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదాసు జయరాములు(మాజీ ఎంపిటిసి),పావలి తిరపతయ్య(పెద్దాయన), కటకం సత్యనారాయణ,షేక్ అబ్దుల్ ఖాదర్,మునసబు తిరపతయ్య, టీచర్ జి.వెంకటేశ్వర్లు,చెవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్టర్ బెడ్‌లకు మరమ్మతులు

యద్దనపూడి, మేజర్‌న్యూస్ : యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ తో జల్ జీవన్ నిధులతో శిథిలమయిన మంచినీటి పైపులైనులు మార్చే పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలోని తాగునీటి సమస్యను గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోగా గ్రామానికి రూ.44 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో అంతర్గత నీటి పైపులైన్లు మార్చే పనులకు, వాటర్ ట్యాంక్ మరమ్మతులకు, ఫిల్టర్ బెడ్లలో పాత ఇసుక తీసి, మరల కొత్త ఇసుకను నింపుతున్నారు. ఈ నిధులతో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నీటి పైపు లైన్లను మార్చే పనులను మొదలు పెట్టారు. 2,3 నెలల్లో జల్ జీవన్ పనులు పూర్తి చేసి ఇంటింటికీ మంచి నీరు అందించాలన్న, ఎమ్మెల్యే ఆదేశాలతో ముమ్మరంగా పనులు చేస్తున్నారు.

# అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల



పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.గంగాధర్ గౌడ్ తో కలసి జిల్లా లోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీల ను స్వీకరించారు. గతంలో జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కరంపై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా మరియు అర్జీలు రీఓపెన్ కాకుండా వెంటనే పరి శీలించి పరిష్కరం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారుల తో మాట్లాడలని అప్పుడే సమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు. వారం లో వచ్చిన అర్జీలను ఆ వారంలో పరిష్కరం చేయాల న్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీల కు సంబంధించి ఆడిట్ పెండింగ్ లో ఉన్నవి పరిశీలించి పరిష్కరం చేయాలని సంబందిత అధికారుల ను ఆదేశించారు. పరిష్కరంచేయలేని అర్జీలు ఎందుకు పరిష్కరం కాలేదోన్న సమాచారాన్న లెటర్ లేదా వాట్సాఅప్ ద్వారా అర్జీదారుల తెలియజేయాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలు అయిన తర్వాత మొదటిసారిగా 77వ గణ తంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకో వడం జరుగుతోందని, గత సంవత్సరం కంటే భిన్నంగా ఈ సంవత్సరం గణతంత్ర దినో త్సవం వేడుకలు ఘనంగా నిర్వ హించడానికి అధికారులు అందరు సమ న్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ మల్లిఖార్జున రావు, డి.ఈ ఓ.డి.శ్రీనివాస్, సి.పి.ఓ.ఏ.ఎస్. రాజు, పి.డి.లు, ఐ.సి.డి.ఎస్, గృహ నిర్మాణ సంస్థ, రాధమాదవి, వెంకటేశ్వర రావు, మార్క్ ఫేడ్ డి.యం.కరుణశ్రీ, డి.సి.హెచ్.ఎస్. పద్మావతి, రీజనల్ మేనేజర్ ఆర్.టి.సి విమల, డి.టి.సి. పరందామ రెడ్డి, జి.యం.డి.ఐ సి.రామ కృష్ణ, పశు సంవర్ద శాఖ జెడి.వేణుగోపాల్, బి.సి సంక్షేమ శాఖ డి.డి శివలీలా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, డి.యల్.డి.ఓ. విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి పేదవానికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో నియోజకవర్గంలోని బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వైద్యం కోసం వైద్యశాలలో ఆర్థిక భారానికి మించి అప్పులు చేసి వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం రేపల్లె మండలం సింగుపాలెం గ్రామానికి చెందిన గోరికపూడి జోదిమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఎంపిడివో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్‌ను ఎంపీడీవో ఎంవి రమణమూర్తి సోమవారం సందర్శించారు. తొలుత పిల్లల హాజర పట్టికని పరిశీలించారు. ఇక్కడ అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థులకు చక్కని విద్య పలుకులు నేర్పించడం హర్షణీయమన్నారు. అయితే ఇంకా పిల్లల సంఖ్య పెంచేందుకు కార్యకర్తలు, ఆయాలు సహకరించాలన్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో పాటు గర్భిణీ స్త్రీలకు బాలికలకు ఇస్తున్న పౌష్టికాహారం పరిశీలించడం జరిగింది అన్నారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు పాల్గొన్నారు.

## యోగి వేమన జయంతి వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని యూకో హౌస్ నందు యోగి వేమన హటయోగ సాధన మందిర్, బత్తుల వెంకటసుబ్బమ్మ కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో,వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి రవికుమార్ అధ్యక్షతన ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగివేమన జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగినవి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగి వేమన చిత్రపటంకు పూలదండ వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. విశిష్ట అతిథి గొలపల శ్రీనివాసులరావు మాట్లాడుతూ యోగి వేమన పద్యాలు సామాజిక రుగ్మతులను, నైతిక విలువలను పెంపొందించే విధంగా, విశ్వదాభిరామ వినురవేమా అనే మకుటంతో, సరళమైన వాడుక భాషలో వారి పద్యాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మహారాజా మెడికల్ ఆఫీసర్ ఆయు శాఖ పేర్లి డాక్టర్ పాతూరి సిద్దార్థ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మానవతా మహిళా సమైక్య అధ్యక్షురాలు కో లా పద్మజ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, ప్రముఖ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వేమన పద్యాలు, భావాలను చక్కగా చెప్పిన విద్యార్థులకు బహుమతులను అందజేసినారు.



## రోజుకో మొక్క - ఇంటికో చెట్టు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం గానుగపాలెంలో ఆనలుగురు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మొక్కలు నాటారు. 'రోజుకో మొక్క.. ఇంటికో చెట్టు' నినాదంతో ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తూర్పు వైపు మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు సంఘసేవకులు రాచమల్లు శివాంజనేయులు ఆధ్వర్యంలో ప్రతిరోజూ నీరు పోస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గానుగపాలెం లో 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు, కురిచేటి శంకరరావు, చేబ్రోలు శ్రీనివాసరావు, చామర్తి విజయలక్ష్మి తదితరులు కలసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం తో పాటు సంరక్షణ బాధ్యతలు కూడా చేపట్టినట్లు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు తెలిపారు.



## సమగ్ర శిక్ష అధికారి సమావేశం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని విద్యాశాఖ కార్యాలయము నందు సమగ్ర శిక్ష ద్వారా అమలు చేయబడుతున్న వివిధ అంశాలపై జిల్లా సమగ్ర శిక్ష ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ వి.సత్యసాగర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రతినిధిగా పాల్గొన్న ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్యసాగర్ మాట్లాడుతూ– రానున్న 2026–27 విద్యా సంవత్సరానికి బడ్జెట్ వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,దూర ప్రాంతం నుంచి పాఠశాలలకు హాజరవుతున్న అర్హులైన విద్యార్థులకు రవాణా భత్యం కల్పించుటకు ప్రతిపాదన పంపాలని,అదేవిధంగా కాలానుగుణంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల కొరకు అవసరమైన చోట సీజనల్ వసతి గృహాలు ఏర్పాటుకు ప్రతిపాదన పంపించాలని 06 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బడి ఈడు పిల్లలైన ప్రతి ఒక్కరు బడిలో ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి 01 వ తరగతిలో అడ్మిషన్ పొందుటకు అవసరమైన 5 ప్లస్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో నమోదు చేయుటకు చర్యలు తీసుకో వాలని,15 రోజులు పైబడి పాఠశాలకు గైర్హాజరవుతున్న వారి పట్ల సిఆర్పిలు ప్రత్యేక దృష్టి పెట్టి వారిని బడిలో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల యం ఎస్ ఐ కోఆర్డినేటర్ ఆర్. రాజేష్ సి ఆర్ పి లు బి. శారమ్మ, కె. లక్ష్మి, ఏ కె వి బి రెడ్డి, వై అనిల్ కుమారి , పి. పోతురాజు హాజరు అయ్యారు.

## నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను మోసం చేస్తూ ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్నదని సిపిఎం జిల్లా నాయకులుతో ట తిరుపతిరావు, స్థానిక పార్టీ నాయకులు పి.ఏడుకొండలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పాత చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం కమ్మవారిపాలెం, ఉల్లగల్లు పంచాయతీలోని ఎస్సీ కాలనీలో సిపిఎం పార్టీ స్థానికశాఖ ఆధ్వర్యంలో కరపత్ర ప్రచార క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన 2025 కొత్త గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదల పని హక్కును హరించి కార్పొరేట్లకు దోహదపడే విధంగా ఉందని విమర్శించారు. 2005 ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు ఉపాధి హక్కు, భరోసా మహిళలకు సమాన వేతనాలు కారణంగా వలసల నివారణ సాధ్యమైంది అన్నారు. కొత్త చట్టంలో కేంద్ర వాటా తగ్గించి రాష్ట్రాలపై భారాన్ని మోపడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రని తెలిపారు. పేదలకు ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక శక్తినిచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి గుండెకాయ లాంటి హక్కును కాలరాశి మొండెంలేని తలకాయ లాగా విబీ రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చి కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నదన్నారు.



## పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా నూతన వస్త్రాలు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి దైవ సేవకులు నిత్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అధికారుల గురించి ప్రార్థించాలని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు అన్నారు సోమవారం నేతాజీ నగర్ లోని జేబిఎం చర్చిలో ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్ విజయరాజు మాట్లాడుతూ ప్రతి దైవ సేవకులు ప్రతి ఒక్కరి యొక్క క్షేమాల కొరకు ప్రార్థించాలని సూచించారు. పాస్టర్ గిరిబాబు వర్తమానం అందించి నూతన వస్త్రాలు పాస్టర్సకు అందజేసినారు. నూతనంగా కమిటీ సభ్యులుగా వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ అద్దేపల్లి ఇస్సాకు సెక్రెటరీగా పాస్టర్ ఫ్రాన్సిస్ ట్రెజరర్ పాస్టర్ వరప్రసాదు కమిటీ సభ్యులు పాస్టర్ మోజెస్, సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నితిన్ నబీన్‌కు అభినందనలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబిన్‌కు మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అభినందనలు తెలియజేశారు. నితిన్ నబిన్ నిబద్ధత కలిగిన నేత అని పార్టీ అభివృద్ధికి ఆయన అంకితభావంతో పనిచేశారని కాబట్టే జాతీయ పార్టీ ఆయనను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని మరోసారి అధికారం పార్టీ చేపట్టేందుకు ఆయన కృషి చేస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు ఆయనకు సంపూర్ణ సహకారం అందించి పార్టీ అభివృద్ధి చేయంగా పనిచేయాలని ఆయన కోరారు. గిద్దలూరు పట్టణ బిజెపి తరపున ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా రంగారెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా న్యాయవాది ముత్తుముల రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ అఫైర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ అండ్ జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాచర్ల మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల రంగారెడ్డి గిద్దలూరు కోర్టులో 2009 నుంచి లా ప్రాక్టీస్ చేస్తున్నారు. న్యాయవాది ముత్తుముల రంగారెడ్డి అనతి కాలంలోనే పలువురు పేదలకు అతి తక్కువ ఫీజులతో సేవలందించి పేదల న్యాయవాదిగా కూడా పేరు తెచ్చుకున్నారు. ఏజీపీగా నియమితులైన న్యాయవాది రంగారెడ్డికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వాడరాదు

**– మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ –**

కనిగిరి, మేజర్‌న్యూస్:పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసినా, నిల్వ ఉంచినా పంపిణీ చేసినా కఠినచర్యలు తప్పవని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ హెచ్చరించారు. సోమవారం పుర పాలక సంఘము కార్యాలయంలో పట్టణంలోని వర్తక, వ్యాపార సముదాయాల యజమానులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. టీ దుకాణదారుల యజమాను లందరూ పేపర్, ప్లాస్టిక్ వాడకుండా పింగాణి, గాజు గ్లాసులను వాడాలన్నారు. టీ కప్పులు, ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగా హన కల్పించారు. ప్రతిరోజు అన్ని కూరగాయల దుకాణాలు తనిఖీలు నిర్వహి స్తామన్నారు. దుకాణ యజమానులందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దుకాణాల నుండి ఉత్పన్నమయ్యే చెత్తను దుకాణాల ముందు ఏర్పాటుచేసుకొని చెత్త బుట్టల యందు వేయాలన్నారు. పురపాలక సంఘం ట్రాక్టర్ వచ్చినప్పుడు, పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరి సెక్రెటరీలు, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 48 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో 48 ఫిర్యాదులు అందాయి. ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, పోలీస్ అధికారులు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను పోలీస్ అధికారులకు అందించి, వారి సమస్యలను వివరించారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల నేపథ్యాన్ని తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, కొండెపి సీఐ సోమశేఖర్, సంతమాగులూరు సీఐ టి.వెంకట్రావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగి వేమన చిత్రపటానికి ఎస్పీ నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగివేమన అని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ కొనియాడారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని మూఢాచా రాల నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త యోగివేమన అని, అత్యంత సరళమైన భాషలో సామా న్యులకు సైతం అర్థమ య్యేలా నీతి, ధర్మాలను బోధించిన మహనీయుడు వేమన అని అన్నారు. వేమన పద్యాల్లోని జీవిత సత్యాలు నేటి కాలానికి ఎంతో అవసరమని, వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.










# 25 ఏళ్ల జ్ఞాపకాలు మదిలో పదిలం

**కొత్తపట్నం నల్లూరి గార్డెన్స్‌లో ఏకెవికె ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఆటపాటలతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వీళ్ళంతా 25 సంవ త్సరాల క్రితం కలిసి చదువుకున్న ఇంటర్ విద్యా ర్థులు. సుదీర్ఘ కాలం తర్వాత ఒక చోటకు చేరు కున్నారు. చదువుకున్న రోజులు గుర్తుకు తెచ్చు కున్నారు. అప్పటిలో చేసిన అల్లరి పనులు నెమర వేసుకున్నారు. 25 సంవత్సరాల క్రితం మదిలో దాచుకున్న జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకు న్నారు. కాలేజ్ డేస్‌ను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇన్నాళ్ళ ఎడబాటును తలుచుకుని అందరూ భావోద్వానికి గురైయ్యారు. కొత్తపట్నం పట్టణంలోని నల్లూరి గార్డెన్స్ ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదికైయ్యింది. ఒంగోలులోని ఏకెవికె జూనియర్ కళాశాల 2001–2003 ఇంటర్మీడి యట్ చదివిన విద్యార్థులు కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సుమారు 25 సంవత్సరాల తర్వాత ఇంటర్ చదువుకున్న మిత్రులంతా ఒక్కటైయ్యారు. అప్పటి విద్యార్థులు నేడు అనేక వృత్తుల్లో స్థిరపడ్డారు. ఇంటర్ తర్వాత విద్యాభ్యాసం, జీవిత విశేషాలను మిత్రులతో పంచుకున్నారు. అందరూ ఒకచోట కలుసుకోవడంతో కాలేజీ డేస్‌ను గుర్తు చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ వేడుకలో మిత్రులంతా ఆట పాటలతో రోజంతా సంతోషంగా గడిపారు. ప్రతీ ఏడాది మనందరం ఇలానే ఒక రోజు కలుకుద్దామని ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు మిత్రుల సూచనలతో నిర్ణయించారు.

# ప్రజల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం**

**మీకోసం 'రెవెన్యూ క్లినిక్'కు 308 అర్జీలు**





ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో అందిన అర్జీలకు సత్వర పరిష్కా రాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, కళావతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం నకు సంబంధించి ఆన్ లైన్‌లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్ఓడిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో మొత్తం 308 వినతులు రాగా అందులో రెవెన్యూ సంబంధిత అంశాలపై 195 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ 'మీకోసం'కు 37 ఫిర్యాదులు






సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా మార్కాపురంలో జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., సోమవారం మార్కాపురం, జిల్లా పోలీస్ కార్యాల యంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నూతన జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి,నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సిఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసం, గిద్దలూరు అర్బన్ సీఐ కె.సురేష్, పొదిలి సీఐ రాజేష్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిష్కార వేదికలో అర్జీలను వెంటనే పరిష్కరించాలి: జేసీ శ్రీనివాసులు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**




'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో, రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇంచార్జి జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, మార్కాపురం, కనిగిరి ఆర్డీఓ శివరామి రెడ్డి, కేశవర్ధన్ రెడ్డి, ఎస్డిసి సత్యనారాయణలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరాల గోడపత్రిక ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: జాతీయ పశువ్యాధి నియంత్రణ పధక సౌజన్యంతో 19-01-2026 నుండి 31-01-2026 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిభిరాల పోస్టర్ ను సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి నాంచారయ్య, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ యాదవ్, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురహరి రావు, మాజీ సర్పంచ్ చిప్పల పార్ధసారధి, సుభాష్, రవి పాల్గొన్నారు.



## యోగివేమన జయంతి వేడుకల్లో మిమిక్రీ శివారెడ్డి

బాపట్ల మేజర్‌న్యూస్: విశ్వదాభి రామ వినురవేమ అను పద్య మకుటానికి చిరస్మరణీయమైన స్థానాన్ని కల్పించిన యోగివేమన జయంతి సందర్భంగా పట్టణంలోని టౌన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు రాష్ట్ర నాటక కళారంగం కార్యదర్శి మందపాటి ఆంధ్రేయ, విచ్చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ కళాకారుడు ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి. సాదరంగా స్వాగతం పలికిన కమిటీ సభ్యులు, యోగివేమన జయంతి సభలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం యోగివేమన జయంతి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



మార్కాపురం జిల్లా కేంద్రంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లోనీ రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్యాలయం నందు యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు, సంఘసంస్కర్తగా, రచయితగా కవిగా ఎన్నో సేవలు అందించారని, యోగి వేమన తెలియని వారు, వానకు తడవని వారు లేరని, అటువంటి మహానీయుడిని గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహిస్తూ ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, రూరల్ అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,గోగిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, రావి చెంచి రెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి,వెన్న వెంకటరెడ్డి ,గోలమారి కాశిరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, కుందురు మల్లారెడ్డి ,రమణారెడ్డి, బలరాం రెడ్డి, యోగి రెడ్డి, నాగిరెడ్డి ,రాంరెడ్డి, రంగారెడ్డి, మరికొందరు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్యంలో యోగి వేమనకు ప్రత్యేక స్థానం ఉందని దృతి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కళ్లెం హరినాథరెడ్డి అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత దీప ప్రజ్వలన చేశారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరినాథరెడ్డి, మోదుగుల బసవపున్నారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,కావూరి శ్రీనివాసరెడ్డి, రెడ్డి,మోదుగుల శంకర్ రెడ్డి,శీలం పొలిరెడ్డి, సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన రెడ్డి,గౌరవ అధ్యక్షులు చీరాల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అట్ల హరిబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, సోమవారంలో భాగంగా ,కర్లపాలెం రాజీవ్ నగర్ లో నివసిస్తున్న , ఓ వృద్ధ కుటుంబానికి , 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షు లు పెనుమెత్స శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భ ంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము, దుప్పట్లు, రగ్గులు ,నిత్యవసర సరుకులు, అనా రోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత, అందించడం జరు గుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెనుమత్స మల్లికా ర్జున రాజు,పెనుమెత్స నాగ వర్మ రాజు, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## మార్పుసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మార్పు సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం వేటపాలెం మండలం పరిధిలోని సిలోన్ కాలనీలో నిర్వహించారు. పునీత సేబాష్టియన్ పండుగను పురస్కరించుకుని దేవాలయ ప్రాంగణంలో నెల్లూరు వారస పీఠాధిపతి పిల్లి ఆంథోనీ దాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 40 మంది పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంథోనీ దాస్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి విద్యా కార్యక్రమాలు అందించడం అభినందనీయం అని తెలిపారు. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మార్పు సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ టీ. కరుణాకర్, సి.ఏ. లాజర్, జగన్, దేవదాస్, డి. షెడ్రాక్, మార్పు నరేష్ (జర్మనీ), జయకుమార్ నూతలపాటి (అమెరికా)తో పాటు సంఘ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పరమానందకుమార్ సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్సి సమాజంకు అంబేద్కర్ సేవా సమాజం ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న పరమానందకుమార్ సేవలు అభినందనీయమని సాంఘీక సంక్షేమ శాఖ మాజీ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. కర్లపాలెం భార్గవి హైస్కూల్ లో అంబేద్కర్ సేవా సమాజం మండల గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానందకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నాగార్జున,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకటరావు,అన్నవరపు కిశోర్ ఏ ఎన్ పి ఎస్ నాయకులు చార్వాక జన్మదిన వేడుకలలో పాల్గొని పరమానందకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మోపర్తి జాన్,ఏడుకొండలు,అట్ల నాగేశ్వరరెడ్డి,గుడిపూడి జక్రయ్య తదితరులు ఉన్నారు.



## ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా పూజలు

పర్చూరు, మేజర్ న్యూస్: ఇంకోల్లు రోడ్డులోని అష్టలక్ష్మి దేవాలయంలో మంగళవారం ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు. 10 గంటలకు వెంకటస్వామి కళ్యాణం హోమాలు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని కమ్యూని సభ్యులు ఆకాంక్షిస్తున్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు.

## పరిశ్రమల స్థాపనలో లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**



పరిశ్రమల స్థాపనలో యూనిట్ ల లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రకటించారు. పరిశ్రమల జిల్లాస్థాయి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 48 మంది లబ్ధిదారులకు రూ.2.76 కోట్ల రాయితీ ఇవ్వడంపై జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. ప్రతి ఇంటికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని కలెక్టర్ కోరారు. ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పి ఎం ఈ జి పి కింద 118 దరఖాస్తులు రాగా 29 యూనిట్లను గ్రౌండింగ్ చేశామన్నారు. మిగిలినవి త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ విధానంలో 32 యూనిట్లకు దరఖాస్తులు రాగా, 20 యూనిట్లకు అన్ని అనుమతులు ఇచ్చామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో రూ.198 కోట్లతో సోలార్ సెల్ మాడ్యులర్ యూనిట్ ను జైట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించనుందని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటుతో 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. తక్షణమే 33 కెవి విద్యుత్తు లైన్లు, రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వై రామకృష్ణ, ఏపీఐఐసీ జడ్ఎం నరసింహారావు, నాబార్డ్ డీడీఎం రవికుమార్, కమిటీ సభ్యులు ఆర్టీవో పరంధామరెడ్డి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, భక్తవత్సలం పాల్గొన్నారు.

## నారాయణస్వామి ఆదాయం రూ.1,78,261లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,78,261 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహాబాబు తెలిపారు. వీటిలో పూజాటికెట్ల విక్రయం ద్వారా 70,490 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 14,550 శాశ్వత అన్నదాన పథకానికి 65,641 పంచామృత అభిషేకం పూజలకు 27,580 మొత్తం 1,78,261 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి సిఎస్ పురం మండలం చెన్నపునాయునిపల్లె వాస్తవ్యులు జక్కా హరిప్రసాద్, నందిని దంపతులు 15,000 రూపాయలు ఇచ్చినట్లు ఇఓ శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులను అధికారులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి కోరారు. ఉపాధి హామీ పథకం పనుల అమలు తీరుపై మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో కచ్చితంగా ఉపాధి హామీ పనులు జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఉపాధి పనులు చూపాలన్నారు. కొత్త కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జల శక్తి అభియాన్ పథకం కింద 2,583 పనులు మంజూరు కాగా, 936 పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలినవి జరగకపోవడంపై ఆరా తీశారు. త్వరగా పూర్తి చేయాలన్నారు. జల సంచ్యా జన భాగీదారి పథకం కింద 2,266 పనులు మంజూరు కాగా, 50 శాతం పనులు పూర్తి కాకపోవడం ఏమిటన్నారు. పల్లె పండుగ అభివృద్ధి పనులకు 75 శాతం అధికారికంగా ఆమోదం కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అందులోనూ కాల్వల మరమ్మతు పనులకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఇళ్లలో నుంచి బయటకు వచ్చే నీరు భూమిలోకి ఇంకెలా 1,800 ఇంకుడు గుంతలు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. సేంద్రియ ఎరువుగా మార్చే గుంతలను జిల్లాలో 28,400 నిర్మించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్పించే సేంద్రియ ఎరువుల గుంతలు ఇప్పటికి నాలుగు వేలు మాత్రమే మంజూరు చేయడం ఏమిటన్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలను గుర్తించి పని చేయాలన్నారు. ఇప్పటివరకు కేవలం 1,565 లు మాత్రమే పూర్తి చేయడం ఏమిటని నిలదీశారు. పశువులకు 414 షెడ్లు నిర్మించాల్సి ఉండగా, 40% పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఒక గ్రామానికి ఒక వారంలో ఒక షెడ్డు నిర్మించే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ భవనాలు 10 మంజూరు కాగా, నాలుగు మాత్రమే నిర్మాణ పనులు మొదలు కావడం, మిగిలినవి ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. 236.96 ఎకరాలలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, నేటికీ 187.27 ఎకరాలలో మాత్రమే మొక్కలు నాటడం ఏమిటన్నారు. 5,814 మునగ మొక్కలు నాటాలనే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పంట కాల్వల వెంబడి 15 కిలోమీటర్ల పొడవునా కొబ్బరి మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, 14 కిలోమీటర్లు నాటారన్నారు. లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట 15.5 కిలోమీటర్ల మేర 5,800 మొక్కలు నాటాల్సి ఉండగా 3,150 మొక్కలు నాటారని మిగిలినవి త్వరగా నాటాలన్నారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. నగరం మండలంలో 62 శాతం పురోగతి సాధించడం ఏమిటని ప్రశ్నించారు. గృహ నిర్మాణాలలో పురోగతి సాధించేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. పునాది దశ నుంచి లెంటిల్ దశకు, లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ దశలో ఉన్నవి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాలలో 341 గృహాలు నిర్మాణం లక్ష్యం కాగా, 254 గృహాల నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోకపోవడంపై ఆరా తీశారు. సమావేశంలో డ్వామా ఏపిడి శ్రీమన్నారాయణ, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, ఏపీడీలు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించాలి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



పండగ వాతావరణంలో గణ తంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా వేడుకలను నిర్వహి ంచాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం, ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, ఆర్టిజిఎస్, వాట్సప్ గవర్నెన్స్, రెవెన్యూ క్లినిక్లకు సంబంధించిన స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నూతనంగా ఏర్పడిన జిల్లా కాబట్టి ఈ వేడుకలను వీక్షించడానికి ప్రజలు , విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వస్తారని వారికి అవసరమైన స్నాక్స్, త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలన్నారు. దేశభక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. వేడుకల అనంతరం 26వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సబ్ కలెక్టర్ నివాసంలో ' ఎట్ హోమ్' కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో బి.చిన ఓబులేసు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మద్దులూరి



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో టిడిపి క్యాంపు కార్యాలయంలో సోమవారం నేటి దినపత్రిక లిసూర్యలి నూతన సంవత్సర క్యాలెండర్‌ను చీరాల నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ మద్దలూరి మహేంద్ర నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నిజమైన సమాచారం అందించడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో ప్రింట్ మీడియా పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు.అలాగే, ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై స్పందన తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తోందని డాక్టర్ మద్దలూరి మహేంద్ర నాథ్ స్పష్టం చేశారు. నేటి దినపత్రిక సూర్య ప్రజాహితానికి కట్టుబడి, వాస్తవాలు ఆధారంగా వార్తలను ప్రచురిస్తూ విశ్వసనీయతను సంపాదించిందని ఆయన అభినందించారు. నూతన సంవత్సరంలో పత్రిక మరింత విజయవంతంగా ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నేటి దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ కాటి కమలాకర్ పాల్గొని క్యాలెండర్ విశేషాలను వివరించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించబడగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.




## 'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు . అందులో కొన్ని సమస్యలను అధికారుల సమక్షంలోనే వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు, మండలంలోని ఆరు పంచాయతీల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## శిక్షణ తరగతుల్లో కనిగిరి టీడీపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మంగళగిరి రాష్ట్ర టీడీపి కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు కనిగిరి పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి పాతూరు నాగలు హాజరయ్యారు .పార్టీ బలోపేతానికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టీడీపి విజయానికి సంభందించి దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ చిరంజీవిలతో గ్రూప్ ఫొటో కార్యక్రమం నిర్వహించారు.



## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమలవీడు గ్రామంలో జరిగిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పార్లమెంట్ ట్రెజరర్ అమ్మవరం శ్రీనివాస్ రెడ్డి బహుమతులను సోమవారం ప్రదానం చేశారు. కంభం అనుముల వీడు జట్లు తలపడగా కంభం జట్టు విజయం సాధించింది దీంతో ఆ జట్టుకి కప్పుతోపాటు రూ.20వేలు ప్రైజ్ మనీ ఆయన అందజేశారు రన్నర్‌గా నిలిచిన అనుముల వీడుకు రూ.15వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల యువకులు ఆసక్తి చూపించాలని క్రీడాకారులకు తాను ప్రోత్సాహం అందిస్తానని అన్నారు అనంతరం క్రికెట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లతీఫ్ టిడిపి నాయకులు రమణారెడ్డి, యామసంజయ్, శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మున్ని, రమణారెడ్డి, అలీ చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుడిపై ఆరోపణలు ఖండించిన ఎపిటిఎఫ్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తన సర్వీస్ రిజిస్టర్ నందు తప్పులు జరిగినట్లు సవరించాలని కోరుతున్న ఎపిటీఎఫ్‌కు చెందిన బత్తులరవీంద్రపై అక్రమంగా డిప్యుటేషన్ పొందినట్లు ఇటీవల ఒక ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ చేసిన ఆరోపణలను ఎపిటీఎఫ్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్)జిల్లా శాఖ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ అన్నారు.సోమవారం సిఎస్ పురం మెయిన పాఠశాల నందు జరిగిన సమావేశంలో నాయబ్ రసూల్ మాట్లాడుతూ పామూరు హైస్కూలులో 830మంది విద్యార్థులకు గణితశాస్త్రం ఉపాధ్యాయుడు ఒకరు మాత్రమే ఉన్నట్లు మరొకరు అవసరమని తెలిపినందున విద్యాశాఖ అధికారులు రవీంద్రను డిప్యుటేషన్ మీద పంపించారని అంతేకాని అక్రమ, అవినీతి జరగలేదని రికార్డులు నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎపిటీఎఫ్ నాయకులు అన్నారు. ఈ సమావేశంలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, జి.రామకృష్ణ, జె.యస్.ఆనంద్ బాబు, కె.వెంకటేశ్వర్లు, బత్తుల రవీంద్ర, ఓ.వెంకటేశ్వర్లు, అహ్మద్, సుబ్బారాయుడు, చెన్నయ్య, శ్రీనివాసులు, సురేష్, చిన్ననారాయణ, ప్రసాద్, చంద్రశేఖర్, వహీద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com


## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**– మీకోసంలో కలెక్టర్‌కు బిజెపి బృందం వినతి –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపి సత్వరమే పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు కలెక్టర్‌ను కోరారు. సోమవారం మీకోసంలో కలెక్టర్ పి. రాజాబాబును కలిసి వినతి రూపంలో పలు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనతా వారధి పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యంత్రాంగం దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శెగ్గెంతో పాటు జనతా వారధి కార్యక్రమ కో– కన్వీనర్ కల్లగుంట సురేష్ బాబు, మహేష్, గుర్రం సత్యనారాయణ శ్రీనివాసరావు, కళ్యాణ్ రెడ్డి, శిరీష్, నన్నెపోగు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపాలెం దళితవాడ వద్ద బస్సు ఆపాలి

**– ఆర్టీసీ డిఎంకు దళితవాడవాసుల విజ్ఞప్తి –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొండేపి మండలం మిట్టపాలెం దళితవాడ వద్ద ఆర్టీసీ బస్సులను యధావిధిగా ఆపాలని ఒంగోలు ఆర్టీసీ డిఎం ఘట్టమనేని శ్రీనివాసరావుకు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. గత 30 ఏళ్లకు పైగా దళిత వాడల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపుచున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపులా రెండు దళితవాడలు ఉన్నాయని, సుమారు 300 కుటుంబాలకు సంబంధించిన ప్రజలు ఆ ప్రాంతంలో బస్సులు ఎక్కటం, దిగటం జరుగుతున్నదని తెలిపారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో బస్సులు ఆపటం లేదని, ఫలితంగా దళితవాడలకు చెందిన వృద్ధులు, మహిళలు, వికలాంగులు, స్కూలు కు వెళ్లే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నిత్యం ప్రతి బస్సులో ఎక్కే వారు దిగే వారు ఉంటారని ఇక్కడ ఉన్న పరిస్థితిని పరిశీలించి గతంలో వలె ఆర్టీసీ బస్సులను తమ కాలనీల వద్ద ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, గ్రామస్తులు లక్కీపోగు సుధాకర్, సీదళ్ల ఏడుకొండలు, మైనం నాగభూషణం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య తదితరులు ఉన్నారు.

## నేడు ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 11 గంటలకు రామ్ నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11.30కి గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పుట్టిన రోజు వేడుకలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## నందనవనంలో పశువైద్య శిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో జరుగుమల్లి పశు వైద్య శాఖ అధికారి జె.శ్రావణి ఆధ్వర్యంలో సోమవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ సింధు ఆధ్వర్యంలో చేపట్టారు. మేకలకు దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని ఆమె తెలిపారు ప్రభుత్వం నుంచి పశువులకు సబ్సిడీ రాయితీలు అందిస్తున్నారని రైతులు సద్వినియోగపరుచుకోవాలి అన్నారు. ఆ గ్రామ టిడిపి నాయకుడు కోనూరు సుబ్బారావు పాల్గొన్నారు.

# తిరుమలగిరి కాలనీలో పోలీసుల తనిఖీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీలో సోమవారం తెల్లవారుజామున పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ నాగరాజుల ఆదేశాల మేరకు సీఐ కె.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బలగాలతో 'కార్డన్ అండ్ సెర్చ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**క్షుణ్ణంగా తనిఖీలు చేసిన పోలీసులు**

తెల్లవారుజామునే కాలనీని దిగ్బంధించిన పోలీసులు.. ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. గంజాయి, మత్తు పదార్థాలు, మారణాయుధాల నిల్వలపై ప్రత్యేకంగా సోదాలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వివరాలను సేకరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 16 బైక్‌లను

**అనుమతుల్లేని 16 బైకులు స్వాధీనం**

గుర్తించి వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

ఈ సందర్భంగా సీఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టామని తెలిపారు. పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు ద్వారా మొబైల్స్‌కు వచ్చే గుర్తుతెలియని ఏపీకే లింక్‌లను ఓపెన్ చేయవద్దు. బ్యాంకు వివరాలు, పిన్, ఓటీపీ వంటివి ఎవరికీ చెప్పవద్దు.

మూఢనమ్మకాలు పూజలు, మంత్రాల పేరుతో నమ్మించే మోసగాళ్ల మాటలు విని డబ్బులు పోగొట్టుకోవద్దు. చిట్ ఫండ్స్ అనుమతి లేని ప్రైవేటు చిట్‌లలో చేరి ఆర్థికంగా నష్టపోవద్దు. తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామనే ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలని చూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో సిఐతో పాటు ఎస్సైలు పి.చౌడయ్య, సంపత్ కుమార్, శివ బసవరాజు, పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

**నివాళులర్పించిన కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో విశ్వకవి యోగి వేమన జయంతి వేడుకలను నిర్వహించారు. యోగి వేమన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణలు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో మధ్యాహ్నం భోజనం పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పాఠశాలలను సందర్శించి విద్యార్థులు హాజరు పట్టికని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం పాటిస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమారెడ్డి ఆరో వర్ధంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ న్యాయవాదిగా జీవితాన్ని కోర్టుకి, ప్రముఖ కవిగా కవిత్వాన్ని హార్ట్‌కి అందించిన మహోన్నత వ్యక్తి ప్రకాశంజిల్లా రచయితల సంఘం పూర్వ అధ్యక్షులు భీమనాధం హనుమారెడ్డి అని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. హనుమారెడ్డి ఆరవ వర్ధంతి కార్యక్రమాన్ని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కవులు, రచయితలు, కళాకారులు, ఆయన జూనియర్స్ పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు తర్వాత జిల్లా సాహిత్య రంగానికి విశేషమైన కృషిచేసిన వ్యక్తి హనుమారెడ్డి అని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, న్యాయవాదులు గూడ రవీంద్రారెడ్డి, జి.నాగిరెడ్డి, బి. నాగమల్లేశ్వర్ రెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, మారెడ్డి నరేందర్ రెడ్డి, మాధవి, సునీత, అక్కినేని కళా పరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య, దూళిపాళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి, విభాగాల ఏర్పాట్లపై సూచనలు

**జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**

**సూర్యప్రతినిధి, మార్కాపురం:** మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రదేశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బీ స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, డీపీఓ తదితర కీలక విభాగాల ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నూతన జిల్లాకు అనుగుణంగా అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీస్ క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ, అక్కడ భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులను మెరుగుపరచడంతో పాటు, కార్యాలయాల్లో సమర్థవంతమైన పరిపాలన, నిర్వహణ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పీ వెంట మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ యం.శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ యం.సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎసచవతీతీచ సైదులు బాబు, పెద్దారవీడు ఎస్సై సాంబశివయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గారాపెంటలో పశువైద్య శిబిరం

**1700 జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ**



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గారాపెంట పంచాయతీలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పశువుల ఆరోగ్యాన్ని కాపాడటం, తద్వారా పాడి రైతుల ఆర్థిక వృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో సుమారు 1700 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. వర్షాకాలం, శీతాకాలం వంటి సమయాల్లో జీవాలకు సోకే వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. లేగదూడలకు ప్రత్యేకంగా నట్టల నివారణ మందులు వేసి, అవి ఆరోగ్యంగా పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనారోగ్యంతో ఉన్న పశువులను నిశితంగా పరీక్షించి, వాటికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ నాగుల్ మీరా మాట్లాడుతూ పశువులకు సరైన సమయంలో టీకాలు, మందులు వేయించడం వల్ల వ్యాధుల బారి నుండి కాపాడుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో వెటర్నరీ అసిస్టెంట్ హేమ సింధు, పశువైద్య సహాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేటపాలెం లైబ్రరీకి ఫోటోగ్రఫీ పుస్తకాల విరాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారికి ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి, చీరాల కెమెరా క్లబ్ సంయుక్తంగా వేటపాలెంలోని సారస్వత నికేతనం గ్రంథాలయానికి ఫోటోగ్రఫీకి సంబంధించిన తెలుగు, ఇంగ్లిష్ భాషల్లోని 200 పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీ వల్లి మాట్లాడుతూ, లైబ్రరీకి వచ్చే పాఠకులు ఈ పుస్తకాలను చదివి ఫోటోగ్రఫీపై అవగాహన పెంచుకుంటారని తెలిపారు. ఫోటోగ్రాఫర్లకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ఫోటోగ్రఫీకి సంబంధించిన పురాతనమైన పుస్తకాలు దొరకడం అరుదని పేర్కొన్నారు. అలాంటి విలువైన పుస్తకాలను వేటపాలెం లైబ్రరీకి అందించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి, చీరాల కెమెరా క్లబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి వైస్ ప్రెసిడెంట్ శంఖం సురేష్, చీరాల కెమెరా క్లబ్ జాయింట్ సెక్రటరీ డా. నాగరాజు పి.వి.యస్, శంఖం మహేష్, ఉడతా భాస్కర్ రావు, కిషోర్, తాటికొండ రామారావు, వీర సాయి తదితరులతో పాటు చీరాల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ నియామకం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: దక్షిణ సింహాచల క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ కమిటీని సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ నూతన పాలకమండలి చైర్మన్‌గా సన్నిబోయిన శ్రీనివాసులు, బోర్డు సభ్యులుగా పెద్దిశెట్టి ప్రమీలాదేవి, శీలం సుమ బాల, పర్ణశాల సిద్ధార్థ కృపాసాగర్, మద్దసాని లక్ష్మయ్య, గొల్లపోతు బాల కోటమ్మ, వాసిపల్లి శ్రీనివాసులు, కుంచాల రమణయ్య, అంబటి కోటేశ్వరమ్మ, పొట్లూరి బాల కోటేశ్వరరావు, కొంజేటి వెంకట కవితా దేవి బోర్డు సభ్యులుగా నియమించారు. ఆలయ చైర్మన్‌గా తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావులకు సన్నె బోయిన శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్తు టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ రెగ్యులేటరీ ఆధ్వర్యంలో వినియోగదారుల విద్యుత్ టారిఫ్ రేట్లు నిర్ణయించడానికి ఈనెల 22, 23, 27 తేదీల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈ ఈ పాలగిరి శ్రీనివాసులు తెలిపారు. 20న తిరుపతిలో 22, 23 తేదీలలో విజయవాడలో 27న కర్నూల్ లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు ఈఈ తెలిపారు. దర్శి డివిజన్ కార్యాలయం నుండి వినియోగదారులు తమ అభిప్రాయాన్ని చెప్పుకునే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10:30 నుండి 1:00 వరకు వ్యక్తిగతంగా అభిప్రాయాలను తెలియజేయవచ్చునని, రెండు గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు అభిప్రాయ సేకరణ ఉంటుందని తెలిపారు. ఏపీ ఈ ఆర్ సి వెబ్సైట్లో కూడా తమ అభిప్రాయాలను తెలియజేయువచ్చునని అన్నారు. తమ అభిప్రాయాలను తెలియజేయాలను కునేవారు డివిజనల్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు 9491065264 ఫోన్ చేయాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ క్లినిక్



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల భూమి సమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ క్లినిక్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారశీ గ్రామ రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల భూమి సమస్యలు, ఇతర రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ క్లినిక్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూమి తగాదాలు, పట్టా పుస్తకాలు, రీ సర్వే తదితర అంశాలపై అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. అర్జీదారులకు రసీదుతో పాటు సమస్య పరిష్కారానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను కూడా అందజేస్తామని తెలిపారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్




కొండేపి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని గత నెల 29న కొండపిలో ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. నేతి రవి కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పోటీలను రాష్ట్ర మార్టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య లాంఛనంగా ప్రారంభించారు. 20 రోజులపాటు జరిగిన ఈ పోటీలలో జిల్లాస్థాయి నుండి దాదాపు 58 టీంలు పాల్గొని అత్యంత రసవత్తరంగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో కొండపికి చెందిన ఎన్ ఆర్ కే యూత్ టీం మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి చీమకుర్తికి చెందిన టీం మూడవ బహుమతి కొండేపి జండా చెట్టు టీం గెలుచుకున్నారు. నాలుగో టీము పొన్నలూరు మండలం పెద్ద వెంకన్నపాలెం టీంకు మ్యాన్ ఆఫ్ ది సీరియస్‌గా కొండేపి చెందిన సల్మాన్‌కి మ్యాన్ ఆఫ్ మ్యాచ్ గా వినయ్ కి అందించారు. గెలుపొందిన విజేతలకు ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొర్రపాటి రామయ్య చౌదరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా ఎన్.అర్.కె టీంరూ.60వేలు నగదును, షీల్డును రామయ్య చౌదరి అందించారు. రెండవ బహుమతి చీమకుర్తి టీంకు రూ.30వేల నగదును ముప్పవరం గ్రామానికి చెందిన గంగాధర్ అందించడం జరిగింది. మూడవ బహుమతి కొండపి ఇండా చెట్టు టీంకు రూ.20వేలు నగదును శ్రీకాంత్, బలగం సాయి లు నాలుగవ బహుమతి పొన్నలూరు మండలం పెదవెంకన్నపాలెం టీంకు రూ.10వేలు నగదును ఎదురు బాలకృష్ణ అందచేయడం జరిగింది. మ్యాన్ అప్డే సిరీసు కొండపి గ్రామానికి చెందిన సల్మాన్‌కి రూ.5116, మ్యాన్ అని మ్యాచ్ గా వినయ్ కి రూ.3116 ను అందించారు. ఈ కార్యక్రమంలో కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్, కొండపి తేదేపా మండల అధ్యక్షులు వసంతరావు, కొండవీ ఎనచవతీతీచ ప్రేమకుమార్, నాయకులు బత్తుల నారాయణస్వామి, సర్పంచ్ కొమ్ము సుశీల, బూదాటి సోమయ్య, అరికట్ల వెంకటరావు, ఎన్ఆర్‌కె యూత్ పోర్సు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై వెంకటేశ్వరనాయక్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్ : సోమవారం మండలంలోని జాతీయ రహదారిపై పలుప్రాంతాల్లో వాహనాలను స్థానిక ఎస్సై యం.వెంకటేశ్వర నాయక్ తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా వాహనాలకు సంభందించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు చెందిన పత్రాలు ఉంచుకోవాలని అదేవిధంగా వాహనం నడిపేటపుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అతివేగం ప్రమాదకరమని మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపి సక్రమంగాలేని వాహనాలకు ఈ చలానా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరనాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అగ్రకుల ముద్దాయిలను అరెస్టు చేయాలి: దారా అంజయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత మహిళా సర్పంచ్‌ను అవమానించి లక్షల రూపాయలు ఫ్రాడ్ చేశారని ఆరోపించిన అగ్రకుల ముద్దాయిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. స్థానిక సమితి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దారా అంజయ్య మాట్లాడుతూ నాగులుప్పలపాడు మండలం చేరువనుప్పులపాడు గ్రామానికి చెందిన దళిత మహిళా సర్పంచి మేడికొండ చెన్నమ్మ ఆమె కుమారుడు మురళి కలసి 25 లక్షల రూపాయలు పంచాయతీ నిధులు ఫ్రాడ్ చేశారని టి అగ్రహారం గ్రామానికి చెందిన జాగర్లమూడి హరిబాబు, పొద శ్రీధర్‌లు ఆరోపించారు. ఈ ఘటన గత డిసెంబర్ నెల 16వ తేదీన చేరువ నొప్పులపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. ఆరోజు పంచాయితీ సమావేశం ముగిసిన తర్వాత సర్పంచి కుమారుడు మేడికొండ మురళి తన స్నేహితులైన పలతోటి ఆంజనేయ ప్రసాద్, కాటుకూరి డేవిడ్, కందుల కృష్ణ బాబు, ఎర్రమాల శివ తదితరులు మాట్లాడుకుంటున్నారు. అంతట సర్పంచి సర్పంచి కొడుకు ఇద్దరు కలిసి జనాలను మోసం చేసి 25 లక్షల రూపాయలు పంచాయితీ నిధులు అక్రమంగా దిగమింగారని పెద్ద పెద్దగా కేకలు వేసి అవమానించారు. ఈనెల 6వ తేదీన నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్లో 4/26 ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయింది. ఈ కేసు విచారణ చేస్తున్న ఒంగోలు డిఎస్పి దళిత మహిళా సర్పంచును అబండాలు వేసి అవమానించిన అగ్ర కుల ముద్దాయిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

## జనసేన బలోపేతానికి కృషి చేయాలి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయిలో జనసేన నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని మండల జనసేన నాయకులు అన్నారు. సోమవారం సిఎస్ పురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటిరాజా ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు అభిమానుల సమావేశంలో జనసేన అభివృద్ధికి చేపట్టవలసిన అంశాలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా మండలంలో జనసేన పార్టీ తరపున వార్డు, బూత్ స్థాయి ఇంచార్జిలకు ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 15వతేదిలోగా 9900715050 ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని జనసైనికులకు మండల నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జానపాటి రాజా, సంగిశెట్టి కిషోర్, వి.మౌలయ్య, ఊసా శ్రీను, వి.సుబ్బారాయుడు, పార్ల రాంబాబు, పసుపులేటి పవన్, యస్.సాయి, జనసైనికులు పాల్గొన్నారు.



## సాల్మన్ ధనరాజుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం పరిధిలోని అమృతలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన బోరుగడ్డ సాల్మన్ ధనరాజు(62),ప్రభుత్వ ఉపాధ్యాయులు,అనారోగ్య కారణాల వల్ల ఈరోజు సాయంత్రం కన్నుమూశారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ధనరాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు,మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదా పురంను మార్కాపురం ఉప విద్యాశా ఖాధికారి ఎం.శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఉదయం 8:30 ని.లకు పాఠశాలకు చేరుకొని, పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పదవ తరగతి స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. వారు ఉపాధ్యాయులతో, పదవ తరగతి విద్యార్థుతో మాట్లాడి, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించి, తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశా లలో జరుగుతున్న పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక జరిగే తీరుతెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊరే రాధా కృష్ణను అడిగి, వివరాలు తెలుసుకొని మెచ్చు కున్నారు. అనంతరం ప్రార్థనా ప్రాంగణంలో జరిగే ప్రార్థనలో పాల్గొని, ప్రార్థన జరిగే విధానమును చూసి సంతోషిం చారు. ఆ తర్వాత పాఠశాలలో గల గ్రంథాలయమును సందర్శి ంచి, అందలి పుస్తకాలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకున్నారు.